జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం





## ఏ విపత్తొచ్చినా గుర్తొచ్చేది

# 'ఎన్డీఆర్ఎఫ్'

- హుద్‌హుద్, బుడమేరు వరదల సమయంలో ప్రత్యక్షంగా చూశా...
- శాంతిభద్రతల రక్షణలో కేంద్ర మంత్రి అమిత్‌షా పనితీరు భేష్
- ఉగ్రవాద, నక్సల్ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు
- కేంద్ర సాయంతో రాష్ట్రం వెంటిలేటర్ పైనుంచి బయటపడింది
- బనకచర్లకు గోదావరి నీళ్లు తీసుకెళ్లేందుకు సాయం అందించండి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షాతో కలిసి పాల్గొన్న సీఎం
- గన్నవరంలో ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ భవనాలు ప్రారంభం

**అమరావతి, మహానాడు:** ఎక్కడ ఏ విపత్తు వచ్చినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్. వరదలు, అగ్ని ప్రమాదాలు, అడవుల దహనం, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ రక్షణ చర్యలతో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. దేశంలో లక్షల మంది ప్రాణాలను ఎన్డీఆర్ ఎఫ్ బలగాలు కాపాడుతున్నాయి. దేశంలో వచ్చినవిపత్తులతో పాటు 2011లో జపాన్, 2015లో నేపాల్, 2023లో టర్కీలో విపత్తులు వచ్చిన సమయంలో ఎన్డీఆర్ఎఫ్‌నే సేవలందించింది. 2014లో ఉత్తరాంధ్రలో వచ్చిన హుద్‌హుద్, ఇటీవల బుడమేరు వరదల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ చేసిన సాహసోపేతమైన సేవలను ప్రత్యక్షంగా చూశాను అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

కృష్ణా జిల్లా, కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ సౌత్ క్యాంపస్

మిగతా.. 8లో

# కూటమిలో కొత్త 'ఉప'ద్రవం!

"నిలువెల్లా గాయాలయి.. అంపశయ్యపై ఉన్న వైసీపీకి కూటమి సంజీవని అందిస్తోందా? ఇప్పటికే వెంటిలేటర్‌పై ఉన్న వైసీపీని బతికించేందుకు.. తమకు తెలియకుండానే డజన్ల కొద్దీ ఆక్సిజన్ సిలెండర్లు తెస్తున్న కూటమి, ఇప్పుడు అదే వైసీపీని ఐసియుకి చేర్చి, రేపు జనరల్‌వార్డులో చేర్పించి, ఆ తర్వాత జనక్షేత్రంలో తిరిగే మహదవకాశం కల్పించబోతోందా? అంటే కూటమి నాయకులే స్వయంగా వైసీపీకి అస్త్రాలు అందిస్తున్నారా? ఇదీ.. ఇప్పుడు కూటమి శ్రేణుల సోషల్‌మీడియాలో జరుగుతున్న చర్చ. దానికి కారణం.. లోకేష్ డిప్యూటీ సీఎం ఇవ్వాలన్న కొత్త వాదన. దానిపై జనసైనికుల ఎదురుదాడి. మరయితే మాకేం తక్కువ? కేంద్రం చేతికి ఎముక లేకుండా నిధుల వరద పారిస్తోంది కాబట్టి, మాకూ ఒక డీసీఎం ఇచ్చేయాలంటూ కమలదళాల కొత్త కోరిక. కూటమి కలహాలు కొని తెచ్చుకుంటున్న సమస్యలని, ప్రశాంతంగా ఉన్న కూటమిలో చిచ్చు రేపేవేనన్నది మూడుపార్టీ శ్రేణుల ఆందోళన. ఈ అనవసర చర్చ, వైసీపీకి బ్రహ్మాస్త్రమేనన్నది వారి వాదన. కలసి వెరసి.. కూటమిలో కొత్త 'ఉప' ద్రవం."

- లోకేష్‌కు ఉప ముఖ్యమంత్రిపై లేనిపోని లొల్లి
- లోకేష్‌కు డిప్యూటీ ఇవ్వాలన్న ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి
- బాబు సమక్షంలోనే మనోగతం వెల్లడించిన పొలిట్‌బ్యూరో సభ్యుడు
- డీసీఎంకు లోకేష్ అర్హుడేనన్న సీనియర్ నేత సోమిరెడ్డి
- రఘురామకృష్ణంరాజుదీ అదే మాట
- వారికి భిన్నంగా మాట్లాడుతున్న జనసేన నేతలు
- పవన్‌కు పోటీ పెడితే ఒప్పుకోమంటూ జనసైనికుల పోస్టులు
- చానెళ్లలో 'ఉప'ద్రవంపై చర్చల రచ్చ
- అనవసర అంశమంటూ సీనియర్ల ఆందోళన
- వైసీపీకి అస్త్రం అందిస్తున్నారంటూ టీడీపీ 'సోషల్' సైనికుల విమర్శల వర్షం
- కూటమి విచ్ఛిన్నానికి బాటలు వేస్తున్నారా అంటూ పోస్టింగులు
- పొలిట్‌బ్యూరోను దూరం చేయడం వల్లనే ఈ అనర్థాలంటూ తమ్ముళ్ల విశ్లేషణ
- చర్చల సంప్రదాయాన్ని రద్దు చేసినందుకే ఈ క్రమశిక్షణా రాహిత్యమంటున్న సీనియర్లు
- అసలిప్పుడు ఈ చర్చ అవసరమా అంటూ మండిపడుతున్న కూటమి నేతలు
- పోలవరం, విశాఖ ఉక్కు, రైల్వేజోన్, అమరావతి సాయం అంశాలను పక్కదారి పట్టిస్తారా అని మండిపడుతున్న కూటమి కార్యకర్తలు





(మార్తి సుబ్రహ్మణ్యం)

'లోకేష్ ఉప ముఖ్యమంత్రి కావాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. జగన్ హయాంలో బయటకు రాలేని పరిస్థితిలో ఉన్న క్యాడర్‌లో పాదయాత్ర ద్వారా సమరోత్సాహం నింపిన లోకేష్ డిప్యూటీ సీఎంకు అన్ని విధాలా అర్హుడు. ఆయనకు డీసీఎం ఇస్తే పవన్‌కు ఇబ్బంది అన్నది అర్ధరహితం"- మహాసేన రాజేష్ రాజేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

మహానాడు ఫోకస్

అవును.. లోకేష్ ఉప ముఖ్యమంత్రికిఅర్హుడేనని స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలోనే ఎమ్మెల్సీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానిస్తే.. మాజీ మంత్రి, మరో పొలిట్‌బ్యూరో సభ్యుడయిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అందుకున్నారు. దానిపై చంద్రబాబు మౌనం వహించడంతో, మౌనం అర్ధాంగీకారం అని గ్రహించిన సోమిరెడ్డి తన మనోభావం వ్యక్తం చేశారు. అవునవును.. లోకేష్‌కు ఏం తక్కువ? ఆయన డీసీఎంకు అన్ని విధాలా అర్హుడేనని ప్రకటించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు సైతం, లోకేష్ డీసీఎంకు అర్హుడేనని చెప్పారు. ఈ జోరు చూస్తుంటే.. ఇక రేపటినుంచి రోజుకో సీనియర్-జూనియర్ నేతలు, రేసులో వెనుకడ కూడదన్న ఆత్రుతతో, లోకేష్‌కను డీసీఎం చేయాలని గళమెత్తినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదన్నది సీనియర్ల అంచనా.

అయితే ఇది జనసైనికుల్లో వ్యతిరేక సంకేతం వెళ్లడంపైనే ఆందోళన వ్యక్తమవుతోంది. మహాసేన రాజేష్, శ్రీనివాసరెడ్డి, సోమిరెడ్డి చేసిన వ్యాఖ్యలను.. టీవీ చర్చలకు హాజరైన ఏ జనసేన నేత ఆహ్వానించకపోవడం గమనార్హం. పైగా సోషల్‌మీడియాలో మా పవన్‌కు పోటీ పెడతారా? ముందు ఒక్క డీసీఎం అని చెప్పి, ఇప్పుడు పవనన్నకు పోటీగా లోకేష్‌ను తీసుకువస్తారా? అంటూ ఆగ్రహంతో పోస్టింగులు పెడుతున్న తీరు, కూటమిలో ఆందోళనకు కారణమవుతోంది.

కూటమిలో సఖ్యత వర్ధిల్లుతూ, కలసి సాగుతున్న ఈ సమయంలో ఇలాంటి అనవసర చర్చ అవసరమా? అన్న భావన కూటమిలో మొదలయింది. అసలు ఇలాంటి చర్చకు తెరలేపడమంటే, వైసీపీకి బ్రహ్మాస్త్రం అందించడమేనంటున్నారు. కొన్ని సందర్భాల్లో

మిగతా.. 2లో






# సీఎం సర్.. ఆల్ ది బెస్ట్!

- దావోస్ బయలుదేరిన చంద్రబాబుకు విషెస్ చెప్పిన సీఎస్, అధికారులు
- గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి పయనమైన బాబు బృందం
- రాత్రి 1.30 గంటలకు ఢిల్లీ నుంచి జ్యూరిచ్ కు ప్రయాణం

**అమరావతి, మహానాడు:** రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనకు బయలుదేరారు. సీఎం తన నివాసం నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి దావోస్ వెళ్లే అధికారుల బృందంతో కలిసి ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి అర్ధరాత్రి 1.30 గంటకు జ్యూరిచ్ కు వెళ్లనున్నారు. రేపు ఉదయం జ్యూరిచ్ లో పలు సమావేశాల్లో సీఎం పాల్గొననున్నారు. జ్యూరిచ్ లో పలువురు పారిశ్రామిక వేత్తలతో భేటీ అవుతారు. తరువాత హయత్ హోటల్ లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో జరిగే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు.

అనంతరం రోడ్డు మార్గంలో జ్యూరిచ్ నుంచి దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సుకు బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు వెళుతున్న ముఖ్యమంత్రికి అధికారులు విషెస్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సీఎంవో అధికారులు సీఎం సర్....ఆల్ ది బెస్ట్ అంటూ విషెస్ చెప్పారు. దావోస్ పర్యటన ఫలవంతం అవ్వాలని, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు తెలిపారు.



# హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్

- రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి
- క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం చర్చలు

**హైదరాబాద్:** సింగపూర్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మరో ముందడుగు వేసింది.రాష్ట్రంలో రూ.450 కోట్ల పెట్టుబడులకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్ లో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

సింగపూర్ కేంద్రంగా విస్తరించిన ఈ కంపెనీ ప్రపంచ స్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటి. హైదరాబాద్‌లో 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సింగపూర్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ ఈ నిర్ణయం ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎంవో స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ తరఫున ఇండియా ట్రస్ట్ మేనేజ్మెంట్ సీఈవో గౌరీ శంకర్ నాగభూషణం, సీనియర్ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు.

మిగతా.. 2లో



## వైఎస్ నాటిన కమ్మ విద్వేష మొక్కను జగన్ విషవృక్షంగా మార్చారు!

- రాజకీయాలు కమ్మవారిని కాపాడలేకపోతున్నాయి
- ఏ విపత్తు వచ్చినా సింహభాగం విరాళాలు కమ్మవారివే
- రిటైర్డ్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు
- కొసరాజు వారి ఆత్మీయ సమావేశంలో మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు

**విజయవాడ:** మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కమ్మ ద్వేషి. ఆయన కమ్మ వ్యతిరేక పాలసీని తీసుకువచ్చారు. అప్పట్లో వైఎస్ నాటిన కమ్మ వ్యతిరేక మొక్క.. జగన్ సీఎం అయ్యేనాటికి విషవృక్షంగా మారింది. జగన్ కమ్మ అధికారులను టార్గెట్ చేశారు. నాకు పోస్టింగ్ లేకుండా వేధించారు. 2004 నాటి నుంచి కమ్మవారిని రాజకీయాలు కాపాడలేకపోతున్నాయి. వారిపై అభిమానం ఉన్నా భయంతోనో, మొహమాటం



తోనే న్యాయం చేసేందుకు భయపడుతున్నాయి. ఇదీ కమ్మవారి పరిస్థితి. కాబట్టి మేలుకోండి. కమ్మవారిని ఎవరూ కాపాడరు. మీ కష్టమే మీకు శ్రీరామరక్ష"

- ఇవీ.. రిటైర్డ్ డీజీ, మాజీ సీఎం జగన్ బాధితుడయిన ఏబీ వెంకటేశ్వరరావు చేసిన సంచలన వ్యాఖ్యలు. ఇప్పుడు ఆయన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి.

విభజన తర్వాత చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్పించారన్న కక్షతో, ఏబీకి ఐదేళ్లు పోస్టింగ్ లేకుండా చేసిన నాటి సీఎం జగన్‌పై ఏబీ చేసిన న్యాయపోరాటం ఫలించింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ బాధితుడైన ఏబీకి పిలిచి

మిగతా.. 2లో



03

ఇంకా సెక్యులరిజం ఎలా అంటావ్?



02

గ్రామ స్థాయిలోనూ విపత్తు నిర్వహణ బృందాల ఏర్పాటు



07

ప్రైవేటీకరణలో భాగంగానే ప్యాకేజీ ప్రకటన



08

ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

## కాంగ్రెస్ పాలన పాపం..

# రైతులకు శాపం

- రైతుల మరణ మృదంగం కొనసాగుతున్నా.. సీఎంకు పట్టింపు లేదు
- ఆదిలాబాద్‌లో అన్నదాతల ఆత్మహత్యలు కలచివేస్తున్నాయి
- ఏడాదిలో 402 మంది రైతుల మరణాల బాధ్యత ప్రభుత్వానిదే
- రైతన్నలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు
- బిఆర్ఎస్ పార్టీ మీకు ఎప్పుడూ అండగా ఉంటది
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా కొట్లాడుదాం
- మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్:** 24 గంటలు గడవకముందే రుణభారంతో ఆదిలాబాద్‌లో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచివేసింది. రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బ్యాంకుల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల చావులు కనిపించడం లేదా? దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నారు రేవంత్ రెడ్డి? రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే. ముఖ్యమంత్రిగా మీరే బాధ్యత వహించాలి. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైంది, వరుసగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలే దానికి నిదర్శనం.

రైతులు దేశానికి వెన్నెముక. అలాంటి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నది కాంగ్రెస్ సర్కారు. మీ ఏడాది పాలనలో ఇప్పటివరకు 402 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తుండటం దుర్మార్గం. కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాడు.

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 20, జనవరి 2025 ‖

**హైదరాబాద్: బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జనవరి 20, 21 తేదీలలో జరిగే 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి హైదరాబాద్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ మరియు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, అధికారులు. చిత్రంలో ఇదే కాన్ఫరెన్స్ కు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు ఉన్నారు..**



# కూటమిలో కొత్త 'ఉప'ద్రవం!

**మొదటి పేజీ తరువాయి..**

సొంత వ్యాఖ్యలతో ఇబ్బందిగా ఉన్నప్పటికీ, డిప్యూటీ సీఎం పవన్ బాగానే పనిచేస్తున్నారు. ఆయన తన అభిప్రాయాలు స్పష్టం చేస్తున్నారు. ఆయన పనితీరుతో అధికారుల్లో భయం మొదలయింది. పవన్ వైఖరిని టీడీపీ క్యాడర్ కూడా బలపరుస్తోంది.

తమ పార్టీ చెప్పలేని విషయాలను కూడా పవన్ చెబుతున్నారని సంబరపడుతోంది. అటు పవన్ సైతం బాబు సమర్ధను పొగుడుతున్నారు. ఈ పరిస్థితిలో లోకేష్‌కు డీసీఎం పద విపై చర్చకు తెరలేపడమంటే, వైసీపీకి అస్త్రాలు అందించడమేనని టీడీపీ వర్గాలు సైతం వ్యాఖ్యానిస్తున్నాయి.

కూటమిలో మనస్పర్ధలు రేపి, ఎప్పుడు దానిని విచ్ఛిన్నం చేద్దామా అని కాచుకుకూర్చున్న వైసీపీకి, తాజా పరిణామాలు అనుకూలంగా మారిందన్న ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. "ఇప్పుడు వైసీపీ సోషల్‌మీడియాకు మా పార్టీకి-జనసేనకు మధ్య అగ్గిరాజే అవకాశం వచ్చింది. మా రెండు పార్టీ నేతల పేరుతో వారిష్టం వచ్చిన పేర్లు-కులాలతో పోస్టింగులు పెట్టినా ఆశ్చర్యం లేదు. అందుకే వారికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదన్నదే మా కోరిక" అని ఓ సీనియర్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

యువనేత లోకేష్ రాణించేందుకు ఇంకా సమయం ఉందని, ఆయన పార్టీ అధినేత-డిప్యూటీ సీఎం పదవికి అర్హుడైనప్పటికీ ఇది సమయం కాదంటున్నారు. జనసేనతో కలిసినందున విజయం వరించిందన్న భావన సర్వత్రా ఉన్న సమయంలో, లోకేష్‌కు పవన్‌కు పోటీగా డీసీఎంను చేస్తారన్న ప్రచారం, జనసైనికులకు వేరే సంకేతాలు పంపిస్తాయని విశ్లేషిస్తున్నారు.

"నిజానికి డిప్యూటీ సీఎం అనేది రాజ్యాంగంలో లేదు. కానీ బాబు జనసేన అధిపతి పవన్‌కు గౌరవం ఇచ్చేందుకు, ఆయన ఫొటో కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టిస్తున్నారు. గతంలో ఇదే హోదాలో పనిచేసిన సీనియర్ నేత కెఇ కృష్ణమూర్తి, చినరాజప్పకు ఇలాంటి గౌరవం దక్కలేదు. మహారాష్ట్రలో ఫడ్నవీస్, తెలంగాణలో భట్టి విక్రమార్క, కర్నాటకలో డికె శివకుమార్ ఒక్కరికే డిప్యూటీ సీఎం హోదా ఇచ్చారు. జగన్ ఐదుగురిని నియమించినా, వారికి ఎలాంటి ప్రాధాన్యం లేదు. లోకేష్ ఆ హోదాకు కచ్చితంగా అర్హుడే. కానీ అది కూటమిలో చర్చించి తీసుకోవలసిన నిర్ణయం.

అలాంటిదేమీ లేకుండానే, పొలిట్‌బ్యూరో సభ్యులే మాట్లాడటం వల్ల అది టీడీపీ నాయకత్వ కోరిక. వారితో కావాలే మాట్లాడించారన్న సంకేతాలు వెళ్లేందుకు కారణమవుతాయ"ని మాజీ మంత్రి ఒకరు విశ్లేషించారు.

ఇప్పుడు లోకేష్ సూచించిన వారికే పదవులిస్తున్నారన్న ప్రచారం ఉన్నందున, కొత్తగా తెరపైకి వచ్చిన డిమాండును దృష్టిలో ఉంచుకున్న నేతలంతా.. ఆయనను ప్రసన్నం చేసుకునేందుకు, కొత్త డిమాండును పోటీలు పడి బలపరుస్తున్నారన్న భావన కూడా పార్టీ వర్గాల్లో లేకపోలేదంటున్నారు. అయితే గత ఎన్నికల ముందు నుంచి పొలిట్‌బ్యూరోకు ప్రాధాన్యం లేకుండా చేసినందుకే, ఇలాంటి పరిస్థితి ఏర్పండిదన్న అభిప్రాయం సీనియర్లలో వ్యక్తమవుతోంది. గతంలో పార్టీలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా, పొలిట్‌బ్యూరోలో చర్చించి తీసుకునే వారని గుర్తు చేస్తున్నారు.

కానీ గత ఎన్నికల ముందు నుంచి తమ పార్టీ కూడా ట్కవె సీపీ, టీఆర్ఎస్ బాటలో నడుస్తోందన్న వ్యాఖ్యలు సీనియర్లలో వ్యక్తమవుతోంది. నిర్ణయం తీసుకున్న తర్వాతనే తమకు తెలుస్తోందన్న అసంతృప్తి కనిపిస్తోంది. అదే మునుపటి మాదిరిగా సమిష్టి నిర్ణయాలు-చర్చల వాతావరణం ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని, ఒకవేళ వచ్చినా దానిని ఎలా అధిగమించాలో పొలిట్‌బ్యూరో దిశానిర్దేశం చేసేదంటున్నారు.

ఇలాంటి కొత్త సమస్యల వల్ల కూటమిలో అభిప్రాయబేధాలు తలెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. జనసైనికుల పోస్టింగులు.. ఇప్పటికే జనక్షేత్రంలో చర్చనీయాంశమవుతున్నందున, ఈ అంశానికి తార్కిక ముగింపు పలకకపోతే, అది నిస్సందేహంగా కూటమిపై ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. కూటమి మరో పదేళ్లు అధికారంలో కొనసాగి.. యువనేత లోకేష్ పార్టీ పగ్గాలు అందుకుని, బాబు వారసుడిగా ఉండాలంటే.. ఇలాంటి గందరగోళ వాతావరణానికి తెరదించాల్సిందేనంటున్నారు.

పైగా లోకేష్‌కు డిప్యూటీ సీఎం డిమాండ్ తెరపైకి వచ్చిన సందర్భంలో.. తమ పార్టీకీ డిప్యూటీ సీఎం ఇవ్వాలన్న కొత్త కోరికను, బీజేపీ నేతలు బయటపెడుతున్నారు. నిజానికి అసలు తొలుత పవన్ కంటే ముందు బీజేపీకి డిప్యూటీ సీఎం ఇవ్వాలని ఒప్పందం ఉండేది. కానీ పవన్ పట్టుపట్టడంతో, బీజేపీ వెనక్కి తగ్గిన ఫలితంగా పవన్‌కు ఆ హోదా దక్కిందని బీజేపీ నేతలు ఇప్పుడు గుర్తు చేస్తున్నారు. ఒకవేళ లోకేష్‌కు డీసీఎం ఇస్తే, కేంద్రం నుంచి రెండులక్షల కోట్లు సాయం చేస్తున్న బీజేపీకి ఎందుకు డీసీఎం పదవి ఇవ్వరన్న వాదన కమలదళాల్లో మొదలయింది. ఇదో సంకట పరిస్థితి.

అయితే.. ఇలాంటి చర్చ-డిమాండ్ల వల్ల కేంద్రం నుంచి వచ్చిన నిధులు-ప్రాజెక్టుల ప్రచారం, పక్కదారి పడుతోందన్న ఆందోళన కూటమి శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

"అమరావతి నిర్మాణాలకు కేంద్రం నిధులిచ్చింది. విశాఖను రైల్వేజోన్‌గా ప్రకటించింది. తాజాగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ప్యాకేజీ ఇచ్చింది. వీటిని జనంలోకి తీసుకువెళ్లే సమయంలో, ఇలాంటి అనవసర చర్చ పెట్టడం అవసరమా? గతంలో కూడా మేం చేసినవి చెప్పుకోకుండా, కేవలం జగన్‌ను తిట్టడానికే ప్రాధాన్యం ఇచ్చి ఓడిపోయాం. ఇప్పుడూ అదే దారిలో వెళ్లడం మంచిది కాద'ని ఓ మాజీ మంత్రి విశ్లేషించారు.

## హైదరాబాద్‌లో భారీ ఐటీ పార్క్

**మొదటి పేజీ తరువాయి..**

క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.. క్యాపిటల్ ల్యాండ్ నిర్ణయాన్నిస్వాగతించారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలను ఈ ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి.

ఈ సందర్భంగా గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు.

క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్ లో అంతర్జాతీయ టెక్ పార్క్, అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలోనే అందుబాటులోకి వస్తుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది.

# వైఎస్ నాటిన కమ్మ విద్వేష మొక్కను జగన్ విషవృక్షంగా మార్చారు!

**మొదటి పేజీ తరువాయి..**

పెద్దపీట వేస్తారని భావించిన వారిని నిరాశే మిగిలింది.

ఎన్నికల సమయంలో ఏబీ సహ బాధితుడయిన, నాటి సీఎస్ అనిల్‌చంద్ర పునేఠాకు విజిలెన్స్ కమిషనర్ పదవి ఇవ్వగా.. జగన్ ఐదేళ్ల జమానాలో, టీడీపీసేవ చేశారన్న ఆగ్రహంతో బలిపశువును చేసిన ఏబీకి మాత్రం, ఇప్పటిదాకా ఎలాంటి పదవి ఇవ్వకపోవడం టీడీపీ వర్గాలను అసంతృప్తికి గురిచేస్తోంది. అటు ఏబీ కూడా ఇటీవలి కాలంలో కమ్మ సంఘాల వేదికలపై, తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా కుండ బద్దలు కొట్టడం చర్చనీయాంశమయింది.

తాజాగా విజయవాడ అమ్మ కల్యాణమండంలో జరిగిన కొసరాజు వారి ఆత్మీయ సమ్మేళానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఏబీ వెంకటేశ్వర రావు ఇంకా ఏమన్నారంటే.. నా 30 ఏళ్ల సర్వీసులో కేవలం 10 నుంచి 15 ఏళ్లు మాత్రమే సక్రమమైన పోస్టుల్లో పని చేశా..

2004లో రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చి కమ్మ వ్యతిరేక పాలసీని తెచ్చి, దాన్ని స్టేట్ పాలసీగా మార్చారు. రాజశేఖర రెడ్డి నాటిన విత్తనం 2019 నాటికి విష వృక్షంగా మారింది. అప్పటి నుంచి కమ్మ అధికారులు టార్గెట్‌గా అణచివేతకు గురి చేశారు. కమ్మ వారిపై యుద్ధమే ప్రకటించినట్లు వైసీపీ అధినేత వ్యవహరించాడు. 2019లో అధికారంలోకి వచ్చిన మర్నాడే నాకు ఉద్యోగం లేకుండా చేశారు. పోస్టింగ్, జీతం అడిగితే సస్పెండ్ చేశారు. నా కెరీర్ లో నేను ఊహించని మచ్చ ను నాకు వేయాలని చూశారు, కానీ చట్టం, న్యాయం రెండు నన్ను నిప్పుగా నిలబెట్టాయి. కరోనాకు, వాక్సిన్‌కు, ఎలక్షన్ కమిషనర్ కు కులం రంగు పూసి విచక్షణా రహితంగా వ్యవహరించారు. 2004 నుంచి రాజకీయాలు కమ్మ వారిని కాపాడ లేక పోతున్నాయి. కమ్మ వారి పట్ల సానుభూతి, అభిమానం ఉన్నా కాపాడేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రావు.

వరదలు వచ్చినా, వైపరీత్యాలు వచ్చినా 75 శాతం విరాళాలు కమ్మ వారివే. సామాజిక వర్గంతో పాటు సమాజానికి సైతం అందరూ తోడ్పడాలి.



హోటల్ నోవా టెల్ వద్ద కేంద్ర హోం మంత్రి అమిత్ షా జీకి స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దయాకర్ రెడ్డి,బిట్ర శివన్నారాయణ తదితరులు




ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్భంగా బీవీ పాల్యం వద్ద ఏర్పాటు చేసిన బోటింగ్‌లో ఎమ్మెల్యే విజయ శ్రీ మరియు స్థానిక విద్యార్థులతో కలసి బోటింగ్ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

# భారత ఖోఖో జట్లకు శాప్ ఛైర్మన్ అభినందన

**అమరావతి, మహానాడు:** ఢిల్లీ వేదికగాజరిగిన ఖోఖో పురుషుల, మహిళల ప్రపంచకప్‌లో భారత జట్లు విజేతగా నిలవడం గర్వించదగ్గ విషయమని, ప్రపంచ వ్యాప్తంగా మహిళల విభాగంలో 23 దేశాల జట్లు, పురుషుల విభాగంలో 19 దేశాల జట్లు తల పడగా భారత జట్లు ప్రదర్శించిన ప్రతిభ అద్భుతమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత జట్లకు శాప్ తరపున అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా భారత పురుషుల జట్టులో ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించిన ప్రకాశం జిల్లా క్రీడాకారుడు పి.శివారెడ్డికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విశ్వవ్యాప్తంగా భారతదేశ కీర్తిప్రతిష్టతలను ఇనుమడింపజేశారని, భవిష్యత్తులో మరిన్ని అద్భుత ప్రదర్శనలివ్వాలని ఆయన కోరారు.





# మంత్రి నారా లోకేష్ సంతాపం

**మంగళగిరి, మహానాడు:** ఏనుగుల దాడిలో తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, కందులవారిపల్లె ఉపసర్పంచ్ రాకేష్ చౌదరి మృతిచెందడం బాధాకరం. ఆయన మృతి పట్ల నా సంతాపం తెలియజేస్తున్నాను. చిన్నరామాపురం, కొంగరవారిపల్లెలో ఏనుగులు సంచరిస్తున్నాయనే సమాచారంతో వాటిని తరిమేందుకు వెళ్లిన రాకేష్‌పై ఏనుగులు దాడిచేయడంతో ఆయన మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసింది. పార్టీ కార్యక్రమాల్లో నిత్యం చురుగ్గా ఉండే రాకేష్.. పార్టీ పటిష్టత కోసం కృషిచేశారు. రాకేష్ చౌదరి మృతి పార్టీకి తీరని లోటు. వారి కుటుంబానికి అన్ని విధాలఅండగా ఉంటాం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.











# గ్రామ స్థాయిలోనూ విపత్తు నిర్వహణ బృందాల ఏర్పాటు

- అమిత్ షా సూచనలతో అత్యవసర సమయంలో స్పందించేలా శిక్షణ
- జాతీయ విపత్తు నిర్వహణ బృందాలతో సమన్వయం చేసుకుంటాం
- సమష్టిగా పోరాడి... గత ప్రభుత్వ విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగాం
- కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం
- కేంద్రం అందించిన ఎన్డీఆర్ఎఫ్ క్యాంపస్ రాష్ట్రానికి వరం
- గత ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేనిది
- కొండపావులూరులో 10వ ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**గన్నవరం:** 'విపత్తు నిర్వహణ గ్రామ స్థాయిలోనూ జరగాలి. ప్రతి పంచాయతీలోనూ అత్యవసర సమయంలో వేగంగా స్పందించేందుకు విపత్తు నిర్వహణ బృందాలు అవసరం అని చెప్పిన కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షా మాటలు సదా ఆచరణీయం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ దీనిపై ఓ పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తుంది. ప్రతి పంచాయతీ పరిధిలో విపత్తు సమయంలో సత్వరం స్పందించి, ఆపదలో ఉన్న వారిని కాపాడే బృందాలను తయారు చేస్తాం. వారికి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ప్రతినిధులతో తగిన విధంగా శిక్షణ కల్పించి, వారి మార్గదర్శకంలో ముందుకు వెళ్లేలా పని చేస్తామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు.



ఆదివారం ఉదయం గన్నవరం నియోజక వర్గం కొండపావు లూరులో నిర్మితమైన పదో ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ , కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ , రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ప్రాంగణాన్ని సకల హంగులతో కేంద్రం ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. దేశంలోనే భారీ తీర రేఖను కలిగిన మూడో రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి. తుపాన్ల తాకిడి అధికంగా ఉండే ఆంధ్రప్రదేశ్ కు అనుకోని విపత్తులు సంభవిస్తాయి. ఈ విపత్తుల కారణంగా తీర రేఖ పొడవునా నివసించే మత్స్యకారుల జీవనాలు అతలాకుతలం అవుతున్నాయి.

వేగంగా స్పందించి, ఆపదలో ఉన్న వారిని నిమిషాల్లో కాపాడటంలో తర్ఫీదు పొందిన జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దక్షిణ భారత దేశానికి సంబంధించిన ప్రధాన ప్రాంగణం రాష్ట్రంలో ఉండటం వల్ల రాష్ట్రానికి అది పెద్ద భరోసా దక్కినట్లే. దీన్ని అందించిన ప్రధాని నరేంద్ర మోదీ కి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కి ప్రత్యేక ధన్యవాదాలు. ఇది రాష్ట్రానికి కేంద్రం అందించిన అతి పెద్ద భరోసాగా భావిస్తున్నాం.

### జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సేవలు అమూల్యమైనవి

గతంలో విశాఖపట్నంలో జరిగిన ఎల్జీ పాలిమార్స్ ఘటనలో, అచ్యుతాపురం సెజ్ లో జరిగిన అమ్మోనియా గ్యాస్ లీకేజీ దుర్ఘటనలో, విజయవాడకి అనుకోని విధంగా వరదలు ముంచెత్తిన సందర్భంలో కాని.. ఏ సమయంలో చూసుకున్నా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ స్పందించిన తీరు అమోఘం.. అమూల్యం. ప్రజల ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డుపెట్టి మరీ విపత్తులో ఈ సంస్థ సభ్యులు స్పందించే తీరు అద్భుతం. ప్రజలందరికీ విపత్తు సమయంలో ఎన్డీఆర్ఆఫ్ ఓ రక్షణ వలయంగా నిలుస్తోంది. 18 ఏళ్ల కాలంలో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ 1,55,700 మంది ప్రాణాలను కాపాడగలిగింది.

8,62,084 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించగలిగింది. విపత్తుల సమయంలో చనిపోతే మన వారి కడసారి చూపు అయినా దక్కుతుందా అని ఆలోచిస్తాం. అలాంటిది విపత్తులో ప్రాణాలు కోల్పోయిన 7,465 మంది మృతులను కడసారి తమ వారికి చూపించగలిగాయి విపత్తు నిర్వహణ దళాలు. కేవలం ప్రజలనే కాదు 19,368 మూగజీవాలను అనుకోని విపత్తుల్లో రక్షించి, ప్రధాన మంత్రి మోదీ చెప్పే వసుధైక కుటుంబం అనే మాటకు తగిన నిర్వచనం అందించగలిగింది. ఈ 18 ఏళ్లలో దాదాపు 12,320 రెస్క్యూ ఆపరేషన్స్ చేయడం వారి సేవలు ఎంత ముఖ్యమో తెలియజేస్తున్నాయి. వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

జపాన్, నెదర్లాండ్స్ దేశాలు విపత్తు నిర్వహణలో తమదైన రీతిలో ముందుకు వెళ్తున్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ కూడా నూతన హంగులతో, సాంకేతికను అందిపుచ్చుకొని ముందుకు వెళ్తోంది. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ చూపుతున్న చొరవ అద్భుతం అని చెప్పాలి.

వికసిత్ భారత్ లో విపత్తుల నిర్వహణ కీలకం

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్న సమయంలో వికసిత్ భారత్ లో విపత్తు నిర్వహణ అనేది చాలా కీలకం. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం, దానికి తగినట్లుగా సన్నద్ధం కావడం అనేది నిరంతర ప్రక్రియ. మారుతున్న ప్రపంచ వాతావరణ పరిస్థితులతోపాటు, స్థానికంగా మారుతున్న వాతావరణ అంశాలను బేరీజు వేసుకొని ముందుకు సాగాలి. రాబోయే విపత్తులను ముందుగానే అంచనా వేసుకొని, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. క్లైమెట్ స్మార్ట్ నేషన్ ను సాధించే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు చేస్తున్న సూచనలను అందిపుచ్చుకోవాలి. ఆంధ్రప్రదేశ్ సైతం ప్రగతి దిశగా ముందుకు దూసుకెళ్తోంది.

### విపత్తులు కేవలం ప్రకృతి సంబంధమైనవి మాత్రమే కాదు

విపత్తులు కేవలం ప్రకృతి సంబంధమైనవి మాత్రమే కాదు. మానవులు చేసినవి కూడా ఉంటాయి. 2024 ఎన్నికల్లో గత ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రంలో ఏ స్థాయి విపత్తు ఉండేదో ఊహించాలి.

అలాంటి విపత్తు నుంచి ఎన్డీఏ ప్రభుత్వం గౌరవ ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో, హోంమంత్రి అమిత్ షా సూచనలతో, చంద్రబాబు నాయకత్వంలో కలసి పని చేశాం.

ప్రజలను గత ప్రభుత్వ విపత్తు నుంచి కాపాడగలిగాము. అదే ఈ రోజున ఇక్కడ ఈ ప్రాంగణం ప్రారంభించడానికి దోహదపడింది. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం కొలువు తీరిన నాటి నుంచి కేంద్రం అందిస్తున్న సహకారం అమోఘం. విశాఖ స్టీల్ ప్లాంట్ కి ప్రత్యేకంగా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు. ఇది రాష్ట్రానికి ఓ అభివృద్ధి సూచిక అని భావిస్తున్నాం. ఇక నుంచి రాష్ట్రానికి మంచి ప్రభుత్వంలో మంచి రోజులు రానున్నాయి" అన్నారు.

డిజిటల్ న్యూస్ పేపర్

సోమవారం 20, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,21,041

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)


సారధ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
03
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 20, జనవరి 2025

## అమిత్‌షాతో రాష్ట్ర పెండింగ్ సమస్యలను చర్చించలేదు

- కృష్ణా జలాలు, విశాఖ స్టీల్, పోలవరం అంశాలు గుర్తుకు రాలేదా?
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు



**తాడేపల్లి:** రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి కేంద్రం జోక్యం చేసుకుని పరిష్కరించాల్సిన అనేక సమస్యలు నేటికీ అలాగే ఉన్నాయి. కేంద్ర మంత్రి హోదాలో అమిత్ షా రాష్ట్రానికి వచ్చినప్పుడు ఈ సమస్యలపై ఆయనకు సీఎం చంద్రబాబు వివరిస్తారని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తారని అందరూ ఆశించారు.

కృష్ణా జలాల సమస్య నేటికీ అపరిష్కృతంగా ఉంది. వైయస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు తెలంగాణ నుంచి రావాల్సిన బకాయిలపై ఒక కొలిక్కి తీసుకువచ్చారు. కేంద్రం నుంచి తక్షణం వాటిని ఇవ్వాలని ఆదేశాలు తీసుకురాగలిగారు. నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ కు శాశ్వత పరిష్కారం కోసం చర్చించాల్సిన అవసరం ఉంది. అమిత్ షా మన రాష్ట్రం వచ్చినప్పుడు ఇటువంటి వాటిపై దృష్టి పెట్టి ఎంతో కొంత పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన తరుణంలో కూటమి నేతలు వాటి కోసం కృషి చేస్తారని అందరూ ఆశించారు.

కానీ అందుకు భిన్నంగా వైయస్ జగన్ నివాసాలపై అమిత్ షా తో చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేష్ లు పోటీ పడి మరీ కూలంకశంగా వివరించినట్లు తెలుగుదేశంకు వంతపాడే మీడియాలోనే పెద్ద కథనాలు వచ్చాయి. ఏ మాత్రం రాజకీయ పరిజ్ఞానం వున్న వారైనా ఒక హోం మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాజీ సీఎంకు చెందిన నివాసాల గురించి అడిగి, వాటిపై చర్చించేందుకు ఆసక్తి చూపుతారంటే నమ్ముతారా?

కేంద్ర హోంమంత్రి అమిత్ షా కు క్విడ్ ప్రో కో కింద కాజేసిన కరకట్ట అక్రమ నిర్మాణంలో చంద్రబాబు విందు ఇవ్వడం దారుణమని మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆక్షేపించారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ విందు సందర్భంగా తన కుమారుడు నారా లోకేష్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ చంద్రబాబు ప్రాధేయపడ్డారని అన్నారు.

దీనిపై అమిత్ షా అసంతృప్తి వ్యక్తం చేస్తూ నారా లోకేష్ అన్ని అంశాల్లో జోక్యం చేసుకుంటూ చేస్తున్న వసూళ్ళ వల్ల ఎన్డీఏ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని మందలించారని తెలిపారు. అంతేకాకుండా లోకేష్‌ను అదుపులో పెట్టుకోవాలని కూడా చంద్రబాబుకు అమిత్ షా హితవు చెప్పారని అన్నారు. ఇవ్వన్నీ బయటకు రాకుండా ఉండేందుకు ఈ విందులో వైయస్ జగన్ నివాసాలపై చర్చ జరిగినట్లు తనకు అనుకూలమైన మీడియాలో అబద్దపు కథనాలను రాయించారని ధ్వజమెత్తారు.

అమిత్ షా విందులో జరిగింది ఒకటైతే, దానిని బయటకు రానివ్వ కుండా వైయస్ జగన్ నివాసాలపై చర్చ అంటూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఒక అద్భుతమైన ప్రభుత్వ కట్టడాన్ని జగన్ నిర్మించి ప్రభుత్వానికి అప్పగిస్తే, దానిని ఎలా వాడుకోవాలో తెలియని స్థితిలో మీరు ఉన్నారు. దానిని వైయస్ జగన్ నివాసం అని బుదరచల్లుతున్నారు. జగన్ నివాసం తాడేపల్లి, హైదరాబాద్, బెంగుళూరుల్లో ఉన్నాయి. వాటిల్లో వందల గదులు ఉన్నాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

ఇదే చంద్రబాబుకు హైదరాబాద్‌లో అత్యంత విలాసవంతమైన భవనం ఉంది. దానిని గురించి ఎప్పుడైనా మాట్లాడారా? ప్రజలకు తన నివాసాన్ని చూపించారా? జగన్ తాడేపల్లిలో సొంత ఇంటిని నిర్మించు కున్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో నిత్యం ఈ భవనానికి వస్తుంటారు. ప్రారంభోత్సవం రోజున వందలాది మంది కార్యకర్తలను ఇక్కడికి పిలిచి భోజనం పెట్టారు. ఇదే చంద్రబాబు ఏనాడైనా హైదరాబాద్ లోని తన ఇంటికి ఎవరినైనా అనుమతించారా? ఒక్క కార్యకర్తకైనా భోజనం పెట్టారా? జగన్ తాత గారి నుంచి ఆస్తులు ఉన్నాయి. మొదటి నుంచి చక్కని ఇళ్ళు నిర్మించుకుని, వాటిల్లో నివసిస్తున్నారు.

పోలవరం కాఫర్ డ్యాం నిర్మించి నదిని డైవర్ట్ చేయకుండా తీసుకున్న నిర్ణయం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నది. దీనికి చంద్రబాబు, అప్పటి మంత్రి దేవినేని ఉమలు బాధ్యత వహించాలి. మానవ తప్పిదం వల్ల తిరుమలలో జరుగుతున్న ఉపద్రవాలను నివారించేందుకు ఎన్డీఏ ఎందుకు రావడం లేదు? రెండు రోజుల కిందట తిరుమల కొండపై గుడ్డు బిర్యానీ తిన్నారు. ఇలాంటి అనాచారాలను నియంత్రించలేని ప్రభుత్వం మా హయాంలో శ్రీవారి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ తప్పుడు ప్రచారం చేసింది. ఆ పాపమే కూటమి ప్రభుత్వాన్ని వెంటాడుతోంది.

ఎక్కువ మంది పిల్లలను కనాలని చంద్రబాబు పిలుపునిస్తున్నారు. ఆయన, వారి కుమారుడు మాత్రం ఒక్కరినే కంటారు. బయటి వారికి మాత్రం ఎక్కువ మంది సంతానంను కనాలని పిలుపునిస్తున్నారు. అలాంటప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కంటే వారికి సంబంధించిన ఖర్చు మొత్తం ప్రభుత్వం భరిస్తుందని ఎందుకు చెప్పరు?





## ముగిసిన సింగపూర్ పర్యటన

- చివరి రోజున వరుసగా పారిశ్రామికవేత్తలతో భేటీలు
- నేటి రాత్రి దావోస్‌కు బయల్దేరుతున్న సీఎం బృందం
- రేపటి నుంచి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు

**హైదరాబాద్,మహానాడు:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అక్కడ నుంచి ఆదివారం రాత్రి సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు దావోస్‌కు బయల్దేరనున్నారు. సోమవారం దావోస్‌కు చేరుకుంటారు. అక్కడ నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటి చెప్పి హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్య స్థానంగా పరిచయం చేసే భారీ లక్ష్యంతో రాష్ట్ర ప్రతినిధి బృందం దావోస్ పర్యటనకు బయల్దేరుతోంది. సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది.

చివరి రోజున సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అక్కడి ప్రధాన వ్యాపారసంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓషన్ గ్రూప్ ఫౌండర్, సీఈవో ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్ హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్ శర్మ, బ్లాక్ స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, ఛైర్మన్ గౌతమ్ బెనర్జీ,బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్ వీ టాన్, మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్ తో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వారికి వివరించారు.

### విజయవంతమైన సింగపూర్ పర్యటన

సింగపూర్లో మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రతినిధి బృందం బిజీ బిజీగా గడిపింది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల



ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం.

హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్‌తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

## దావోస్ బయలుదేరిన మంత్రి నారా లోకేష్

- యువతకు ఉద్యోగాలు, భారీ పెట్టుబడులే లక్ష్యం
- దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న మంత్రి లోకేష్

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన, భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పెట్టుబడులు, ఉపాధికల్పన టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం రాత్రి ముంబాయి నుంచి దావోస్ పయనమయ్యారు. ఈనెల 20 నుంచి 24 వరకు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరుకానున్నారు. జ్యురిచ్ కాలమానం ప్రకారం 20-1-25 ఉదయం 6.10గంటలకు స్విట్జర్లాండ్ లోని జ్యురిచ్‌లో ల్యాండ్ అవుతారు. ఉదయం 10 గంటలకు జ్యురిచ్ లోని హోటల్ హిల్టన్ లో స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్ తో భేటీ అవుతారు. 10.20 నుంచి 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పరిశ్రమ పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 11.00 గంటలకు స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. 11.40 గంటలకు ముఖ్యమంత్రితో కలిసి తెలుగు డయాస్పోరా ఆధ్వర్యాన నిర్వహించే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జ్యురిచ్ నుంచి దావోస్ బయలుదేరి వెళతారు. రాత్రి 7.15 గంటలకు దావోస్ ప్లీనరీ హాల్ లాబీలో ముఖ్యమంత్రితో కలిసి గ్లోబల్ పారిశ్రామికవేత్తల నెట్ వర్కింగ్ డిన్నర్ కు హాజరై రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను వివరిస్తారు. రాత్రి 8.30 గంటలకు ప్రపంచ ఉక్కు దిగ్గజం లక్ష్మీమిట్టల్ తో భేటీ రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తారు.

అయిదు రోజులపాటు జరిగే ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన 50 మందికి పైగా అంబాసిడర్లు, పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికరంగ పెద్దలతో మంత్రి లోకేష్ భేటీ కానున్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా విద్యారంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులపై విద్యారంగ గవర్నర్ల సమావేశంలో పాల్గొంటారు. ఇంటిలిజెంట్ పరిశ్రమల కోసం మెరుగైన పర్యావరణ వ్యవస్థ నిర్మాణం, అధునాతన యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం, జెండర్ పారిటీ స్ప్రింట్ ఛాంపియన్స్ అంశాలపై ప్రముఖులతో నిర్వహించే సమావేశాలకు హాజరవుతారు.

నెక్స్ట్ జెన్ ఎఐ, డాటా ఫ్యాక్టరీ, ఎఐ విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశాలపై ఎన్ విడియా ప్రతినిధులు, ఎఐ ఫర్ గుడ్ గవర్నెన్స్‌పై గూగుల్ సంస్థ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొంటారు. గ్లోబల్ ఎకనామీ స్థితిగతులు - లేబర్ మార్కెట్ పై ఎఐ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రభావం అనే అంశంపై వైట్ షీల్డ్ తో, భవిష్యత్తు వాతావరణ ఉద్యమ ప్రభావంపై



అంశంపై స్వనీతి ఇనిషియేటివ్ ప్రతినిధులతో, వార్షిక లీడర్ ఫోరమ్ పునరుద్దరణపై నిర్వహించే సమావేశాలకు మంత్రి లోకేష్ హాజరు కానున్నారు.

ప్రత్యేకించి దావోస్‌లోని వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎపి పెవిలియన్ లో ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న 30మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలు, పెట్టుబడులకు మెరుగైన పర్యావరణ వ్యవస్థ, ఎపిలో అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాల గురించి వారికి వివరిస్తారు. సిఎన్ బిసి - టివి 18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కు హాజరవుతారు.

భారత్ - డెన్మార్క్ మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ను బలోపేతం చేయడంపై నిర్వహించే సదస్సుతోపాటు కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించే కార్యక్రమానికి మంత్రి లోకేష్ అతిథిగా హాజరవుతారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్తున్న మంత్రి లోకేష్ వైపు పారిశ్రామిక వర్గాలు ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి.

## బొల్లాపల్లి మండలం సరికొండపాలెం వీఆర్ఓ సస్పెండ్

**వినుకొండ, మహానాడు:** బొల్లాపల్లి మండలంలో అక్రమాలకు పాల్పడిన వీఆర్వోను సస్పెండ్ చేసినట్టు ఉన్నతాధికారులు తెలిపారు. సరికొండపాలెం వీఆర్వో రవి నాయక్ అసైన్డ్ భూములను తన కుటుంబ సభ్యుల పేరుతో గతంలో ఆన్ లైన్ లో నమోదు చేసినట్టు ఫిర్యాదుల నేపథ్యంలో ఉన్నతాధి కారులు విచారణ చేపట్టారు. ఈ సంఘటన లో ఆరోపణలు రుజువు కావడంతో, ఆయనను సస్పెండ్ చేశారు.

## కొకైన్ కలకలం

- అదుపులో ముగ్గురు నిందితులు



**గుంటూరు, మహానాడు:** గుంటూరు జిల్లాలో కొకైన్ కలకలం రేపింది. 8.5 గ్రాముల సరుకును ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. శ్యామలా నగర్ వద్ద ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. రాష్ట్రంలో తొలి కొకైన్ కేసుగా పోలీసులు తెలిపారు. నగరంలో ఒక్క గ్రామ్ కొకైన్ 3 వేల నుంచి 6 వేల రూపాయల వరకు అమ్ముడుపోతోందని చెప్పారు. నల్లచెరువు కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఇటువంటి మాదక ద్రవ్యాలను అమ్ముతున్నారని, మొత్తం ఏడు ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

## ఇంకా సెక్యులరిజం ఎలా అంటావ్?

- ఇజ్రాయిల్‌లో యూదులను చూసి దేశభక్తి నేర్చుకోండి
- దేవాలయాలకు విముక్తి కలిగించాలి
- మన హిందూ దేశం హిందూ దేశం గానే ఉంచాలి

మొన్న జరిగిన హైందవ శంఖారావానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సనాతన హైందవ ధర్మ బంధువుల అందరికి పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు.

అయితే హైందవ శంఖారావానికి విచ్చేసిన ప్రతి ఒక్క హిందువు యొక్క స్పందన అత్యద్భుతమైనది. సెక్యులరిజం అనే దానిని విడిచిపెట్టి మీలో వచ్చిన చైతన్యం ప్రశంసనీయమైనది. ఐతే నేను చెప్పేది ఒక్క నిమిషం టైం తీసుకొని చదవండి.

హైందవ శంఖారావం జరిగి ఇన్ని రోజులు గడిచిన కూడా ఇంకా సెక్యులరిజం అంటూ మూసుకు పోయిన కొంతమంది హిందూవుల కండ్లు తెరుచుకుంటాయి..

కరీంనగర్ - కరీం ఎవడు?
అహ్మదాబాద్-అహ్మద్ ఎవరు?
మొరాదాబాద్- మురాద్ ఎవరు?
ఔరంగాబాద్ - ఔరంగజేబు ఎవరు?
ఫైజాబాద్- ఫైజ్ ఎవరు?
ఫరూకాబాద్- ఫరూక్ ఎవరు?
ఆదిలాబాద్- ఆదిల్ ఎవరు?
సాహిబాద్ - సాహిబ్ ఎవరు?
హైదరాబాద్- హైదర్ ఎవరు?
ఫిరోజాబాద్- ఫిరోజ్ ఎవరు?
ముస్తఫాబాద్- ముస్తఫా ఎవరు?
అహ్మద్‌నగర్ - అహ్మద్ ఎవరు?
తుగ్లకాబాద్- తుగ్లక్ ఎవరు?
ఫతాబాద్ - ఫతే ఎవరు?
ఉస్మానాబాద్- ఉస్మాన్ ఎవరు?
భక్తియార్పూర్ - భక్తియార్ ఎవరు?
మహమూదాబాద్- మహమూద్ ఎవరు?
ముజఫర్‌పూర్ - ముజఫర్ ఎవరు?
బుర్హాన్‌పూర్ - బుర్హాన్ ఎవరు?
సుల్తానాపూర్- సుల్తాన్ ఎవరు?
జహీరాబాద్- జహీర్ ఎవరు?
ఫతే నగర్- ఫతే ఎవరూ?
ఇబ్రహీంపట్నం- ఇబ్రహీం ఎవరు?
యాకుత్పురా- యాకుత్ ఎవరు?
అసిఫాబాద్- అసిఫా ఎవరు?
మహబూబ్ నగర్- మహబూబ్ ఎవరు?
ఇంకా ఎన్నో మరకల పేర్ల మీద చలామణి అవుతున్నాయి

వీరంతా ఎవరు? మీ సంస్కృతిని నాశనం చేసిన వారు. మీ దేవాలయాలను ధ్వంసం చేశారు.

మీ విగ్రహాలను భ్రష్టు పట్టించారు. హిందువులను ఇస్లాంలోకి మార్చారు. ఇదీ భారతదేశ చరిత్రలో వారి సహకారం.

అయినప్పటికీ, వాటి తర్వాత నగరాలకు పేర్లు పెట్టడం ద్వారా మనం వాటిని ఎందుకు గుర్తుంచుకుంటాము? 70 సంవత్సరాల తర్వాత కూడా మనం వీటిని ఎందుకు ఉంచుకోవాలి? ఈ నగరాల పేర్లు మార్చాలి. హిందువుల ప్రపంచం కావాలి.



నేను అందరి ముస్లిమ్స్ ని అనటం లేదు. కొందరికి మాత్రమే

ఇలా చెప్పే ముస్లింలు ఉన్నారా?

మసీదు లేదా మదరసాల్లో మౌల్వీలు లేదా ముస్లిం పెద్దలు ఇవి చెప్పి, విదేశీ ముష్కరులు తమ పూర్వీకులను ఈ దేశాన్ని ఎలా హింసించి దోచుకున్నారో చెబుతారా?

మార్పు వారితోనే సాధ్యం. ఇవి చెప్పి శాంతి... దేశభక్తి నేర్పితే..... ఈ దేశంలో చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.

ఈ దేశంలోని ప్రతీ ముస్లిం తప్పకుండా గుర్తు పెట్టుకోవాల్సిన చరిత్ర ఇది.

1. అల్లావుద్దీన్ కామం వలనే రాణీ పద్మావతి తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి తన రాజమందిరంలో ఉన్న 14000 పరిచారి కలతో కలిసి ఆత్మాహుతి చేసుకుందని.
2. ఇస్లాం మతం స్వీకరించడానికి అంగీకరించని ఛత్రపతి శివాజీ తనయుడు శాంభాజీ మహరాజ్ దేహాన్ని, అతి కిరాతకంగా క్రూర మైన పద్దతిలో బ్రతికి ఉండగానే చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి చంపడం
3. ఒక్క రోజులో లక్షలమంది హిందువులను, బ్రాహ్మణులను చంపిన పాపాత్ముడు టిప్పు సుల్తాన్ అని. అది జరిగింది దీపావళి పర్వదినం నాడని....

ఇప్పటికీ కర్ణాటకలో కొడగు బ్రాహ్మణులు
దీనికి గుర్తుగా దీపావళి జరుపుకోరని
(మన తెలుగువారిలో కూడా కొంతమంది దీపావళి జరుపుకోరు)

4. కసాయి షాజహాన్ బలవంతంగా 14 సంవత్సరాల బ్రాహ్మణ ఆడపిల్లను అత్యాచారం చేశాడని.
5. ఆటవిక బాబర్ మన శ్రీరామచంద్రమూర్తి ఆలయాన్ని ధ్వంసం చేయడమే కాకుండా లక్షల మంది అమాయక హిందువులను చంపాడని.
6. సికిందర్‌లోఢీ ఉత్తరప్రదేశ్‌లో ఉన్న కంగర నాగర్కోట్ ఆలయం



లోని అమ్మవారి విగ్రహాన్ని చిన్న చిన్న ముక్కలుగా ధ్వంసం చేసి ఆ విగ్రహ శకలాలను విసిరి పడేసాడని.
7. ఖ్వాజా మొహియుద్దీన్ చిస్తీ ఇస్లాం స్వీకరించడానికి అంగీకరించని హిందూ స్త్రీలను నగ్నంగా ముస్లిం సైనికుల ముందుకు విసిరేసాడని.
8. కనికరం లేకుండా వాజీర్ ఖాన్ అనే క్రూరుడు బందా భైరాగీ అనే ఆధ్యాత్మిక గురువును బ్రతికి ఉండగానే ఆయన శరీరాన్ని ఎముకలు కనిపించేత వరకూ కాల్చివేసాడని.
9. ఇస్లాం స్వీకరించడానికి అంగీకరించనందుకు జిహాదీ వాజీర్ ఖాన్, గురు గోబింద్ సింగ్ ఇద్దరు కుమారులను ఫతె సంగ్ (6 సంవత్సరాలు), జోబర్ సింగ్(5 సంవత్సరాలు) బ్రతికి ఉండగానే ఒక రాతి గోడలో సమాధి చేశాడని.
10. కసాయి ఔరంగజేబు శాంభాజీ మహారాజ్ రెండు కళ్లను కాల్చిన ఇనుప చువ్వలతో కాల్చాడని... కారణం ఇస్లాం మతం స్వీకరించ లేదని
11. కసాయి ఔరంగజేబు... మోతి దాస్ అనే స్వామిజీ శరీరాన్ని ప్రజలందరూ చూస్తుండగా రెండుగా చీల్చి చంపేశాడని.

సెక్యులరిజం అంటూ ఉన్న ఓ హిందువులారా ఇంకా చెప్తా వినండి..



మన ధర్మం గోవును తల్లిలా చూస్తే, వాళ్ళ మతం గోవును చంపుతుంది.

మన ధర్మం అహింసో పరమో ధర్మః అని చెప్తే, వాళ్ళ మతం హింసో పరమో ధర్మః అని చెపుతుంది.

మన ధర్మం ఆలయాలను పునరుద్ధరించి వాటిని పరిరక్షిస్తే, వాళ్ళ మతం దేవాలయాలని కూల్చమని చెప్తుంది.

ఇన్ని జరుగుతున్నా అన్ని మతాలు ఒక్కటే అని ఎలా అంటావ్? ఇంకా సెక్యులరిజం అంటూ ఎలా అంటావ్? ఇప్పటికైనా మూసిన కళ్ళు తెరుచుకో.

చివరిగా....

వారిలో ఒక్కరు కూడా నీ పండుగలకు శుభాకాంక్షలు చెప్పిన దాఖలాలు లేవు.

మరి నువ్వు ఎందుకు ఎగేసుకొని శుభాకాంక్షలు చెబుతావు?

ఇన్ని దారుణాలు జరిగాయి.... నీకు తెలియదు కారణం.

ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చాం అని చెప్పుకుంటున్న గాంధీ కుటుంబికులు చెప్పలేదు.

ఇప్పుడు తెలిసింది కదా? ఇక మీదట చేయకు!

ఇజ్రాయెల్ తన దేశ పౌరులకు నేర్పింది ఇదే. అందుకే ఆ దేశంలో పౌరులు ఆ దేశ వ్యతిరేక కార్యకలాపాలు చేయరు. తమ యూదు జాతిని ఇంత వరకూ మోసం చేసిన యూదుడు లేడు. వారి ధర్మాన్ని అవమానించిన యూదుడు కూడా లేడు.

సనాతన హిందూ ధర్మ బంధువులారా మనందరి లక్ష్యం ఒక్కటే.

దేవాలయాలకు విముక్తి కలిగించాలి. మన హిందూ దేశం హిందూ దేశం గానే ఉంచాలి.

మన హిందువులందరు ఒకే త్రాటి మీద నడుస్తూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణకై ముందుకు అడుగులు వేద్దాం. మీతో పాటు నేను కూడా కలిసి అడుగులు వేస్తాను. మనమందరం సనాతన ధర్మ పరిరక్షణకు, కలిసి చేయి చేయి కలిపి పనిచేద్దాము. సనాతన హిందూ దేశాన్ని పొందుదాము.

భారత్ మాతా కి జై.
సనాతన ధర్మకు జై
గోమాతకి జై
జై శ్రీ రామ్.. జయహో భారత్

**- మీ శివ స్వామిజి**
**(శివక్షేత్ర పీఠాధిపతి)**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, జనవరి 2025 ||

## అమిత్ షాకు పెమ్మసాని వీడ్కోలు



**గన్నవరం, మహానాడు:** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకి గన్నవరం ఎయిర్ పోర్ట్ లో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వీడ్కోలు పలికారు. గన్నవరం నియోజకవర్గంలోని కొండపావులూరు ప్రాంతంలో జరిగిన ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకలకు విశిష్ట అతిథిగా పాల్గొన్న అమిత్ షా తన రెండు రోజుల పర్యటనను ఏపీలో ముగించుకున్నారు. కాగా ఆదివారం ఢిల్లీకి ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణమైన ఆయనను గన్నవరం ఎయిర్ పోర్ట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి పెమ్మసాని గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమిత్ షా కి పుష్పగుచ్ఛం అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు, సహకారాలు అందుతాయని ఆశిస్తున్నట్లుగా అమిత్ షా కి తెలిపారు.

## ఏనుగుల దాడిలో ఉప సర్పంచ్ మృతి!



**కందులవారిపల్లి, మహానాడు:** ఏనుగుల దాడిలో కందులవారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి మృతి(33) చెందారు. ?పంటపొలాలపై ఏనుగులు దాడి చేయడంతో ఆ గుంపును తరిమేందుకు రైతులతో పాటు రాకేష్ వెళ్ళారు. దీంతో ఏనుగుల గుంపు వీరిపై తిరగబడింది. ఓ రైతుపై ఏనుగు దాడికి ప్రయత్నించింది. దీంతో వారంతా అప్రమత్తమై చెట్లు ఎక్కి, టార్చ్ లైట్ లు ఆఫ్ చేశారు. ఈ క్రమంలో వారికన్నా ముందు రాకేష్ ఉండటంతో అతనిపై ఆ గుంపు దాడి చేసింది.

తెలుపు రంగు టీ షర్టు వేసుకుని, టార్చ్ ఆన్ చేసి ఉండటంతో ఏనుగుల గుంపు రాకేష్‌పై దాడి చేసింది. ఓ ఏనుగు ?తొండంతో అతనిని చెట్లకు కొట్టి, నేలపై తొక్కిన చంపింది. ఈ దుర్ఘటన తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాగా, ?మృతుడు సీఎం కుటుం బానికి సన్నిహితుడు. రాకేష్‌కు భార్య, మూడేళ్ల కుమార్తె ఉన్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రజక ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో రజక విద్య సేవా సంఘం డైరీలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు గళ్ళా మాధవి ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద, మధ్య తరగతి రజక విద్యార్థులకు నగదు ప్రోత్సహక బహుమతులు ఇవ్వడమే గాక, విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళిక ఇవ్వడమే ముఖ్య ధ్యేయంగా విద్యా సేవా సంఘాన్ని ఏర్పాటుచేశారని అభినందించారు.



పిడుగురాళ్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురజాల శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు నియోజకవర్గంలోని 23 మంది అర్హులకు 42 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అశోక్ నగర్ 1వ లైన్ కోవెలమూడి రవీంద్ర (నాని) కార్యాలయం కోవెలమూడి రవీంద్ర (నాని)ని పరామర్శించి, వారి తండ్రి దివంగత కోవెలమూడి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్.

## డిప్యూటీ సీఎం పదవికి లోకేష్ అన్ని విధాల అర్హులే

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**సర్వేపల్లి, మహానాడు:** తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయా లన్న పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీని వాసులు రెడ్డి ప్రతిపాదనను సమర్థిస్తున్నట్టు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఆ పదవికి లోకేష్ వంద శాతం అర్హులే. రాజకీయంగా అనేక డక్కామొక్కీలు తిని, అవమానాలు ఎదు ర్కొన్న తర్వాత యువగళం పాదయాత్రతో తనలోని నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నారన్నారు. లోకేష్ పోరాటపటిమను చూసి టీడీపీ కేడర్ తో పాటు రాష్ట్ర ప్రజానీకం కూడా అండగా నిలిచి ఆయన నాయకత్వాన్ని జైకొట్టింది. డిప్యూటీ సీఎం పదవికి అన్ని విధాల అర్హుడైన ఆయన పేరును డిప్యూటీ సీఎం పదవికి పరిశీలించాలని పార్టీని కోరుతున్నాను.



**సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా జనవరి19:** ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను పురస్కరించుకుని సూళ్లూరుపేట పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు క్రీడలలో భాగంగా కబడ్డీ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు.. ఆసక్తిగా తిలకిస్తున్న సందర్శకులు..

# ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌పై విష ప్రచారం

- ఒక్క అవకాశం అంటూ... విద్యుత్ వ్యవస్థ విధ్వంసం
- సూర్యఘర్ పథకం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- నాణ్యమైన విద్యుత్ సరఫరా చూసి ఓర్వలేకున్న జగన్
- ఢిల్లీ స్థాయిలో తెలిసిన జగన్ విధ్వంసం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**అమరావతి:** ఒక్క అవకాశం అంటూ ప్రజలను మోసం చేసి గత ఐదేళ్లు అధికారం చేపట్టిన జగన్... రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టడమే కాకుండా ఎస్సీ,ఎస్టీలకు అందించే ఉచిత విద్యుత్ విష యంలోనూ విష ప్రచారం చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. దళిత, గిరిజనుల ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు అంటూ వైసీపీ నేతలు సాక్షి పత్రికలో ప్రచారం చేయడాన్ని మంత్రి ఖండించారు.

గత ఐదేళ్లు విద్యుత్ వ్యవస్థపై కక్ష పెట్టుకున్న జగన్.. దానిని విధ్వంసం చేసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని ఆయన తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్ తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్‌ను ఎటువంటి అంతరాయాలూ లేకుండా కూటమి ప్రభుత్వం అందించడాన్ని చూసి... సైకో జగన్ తట్టుకోలేక పోతున్నాడన్నారు. ఫీడర్ లెవల్‌లోనే రైతులకు అందుతున్న నాణ్యమైన విద్యుత్‌ను.. జగన్ అండ్ కో... వైసీపీ బ్యాచ్... తమ అసత్య ప్రచారాలతో అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు.



కుప్పం నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న సూర్యఘర్ పథకాన్ని త్వరలోనే రాష్ట్రం అంతటా అమలు చేస్తామని ప్రకటించారు. అదే విధంగా సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర ఫలకాలను ఉచితంగానే అమర్చుతున్నామని తెలిపారు. ఎటువంటి అదనపు భారాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే సూర్య ఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుతో జగన్ కు వచ్చిన నష్టమేంటే ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి సవాలు విసిరారు.

### జగన్ విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి...

గత ఐదేళ్ల పాలన సాక్షిగా... జగన్ చేసిన విధ్వంసం కేంద్ర పెద్దల దృష్టికి కూడా వెళ్లిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. దేశంలో జరిగే అభివృద్ధి సంబంధ విప్లవాత్మకమైన మార్పులను అందిపుచ్చుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందు ఉంటారని ఆయన వెల్లడించారు. అదే విధంగా ఎటువంటి మంచి పథకంపైన అయినా... విషం చిమ్మి వ్యవస్థలను నాశనం చేసే విషయంలో జగన్ ముందు ఉంటాడని ఎద్దేవా చేశారు.

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో... జగన్ గర్వంగా చెప్పుకునే పథకం ఒక్కటైనా ఉందా అంటూ వైసీపీ నేతలను మంత్రి ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర - రాష్ట్ర ప్రాయోజిక పథకాలైన.. సూర్య ఘర్, పీఎం కుసుమ్ అమలుతో విద్యుత్ వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. సూర్యఘర్ పథకంలో విద్యుత్ గృహ వినియోగదారులకు, పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు సంబంధించి వ్యవసాయ వినియోగానికి నాణ్యమైన విద్యుత్ అంద డంతో పాటు మిగులు కరెంట్‌ను గ్రిడ్‌కు పంపి వినియోగదారులు ఆర్థికంగా వెసులుబాటు పొందే అవకాశం కూడా ఉందని వెల్లడించారు.

పథకాలు పూర్తి స్థాయి అమలు తరువాత వాటి ప్రయోజనాలు మరింతగా ప్రజలకు చేరతాయని మంత్రి స్పష్టం చేశారు. అవినీతిలో కూరుకుపోయిన గత వైసీపీ ప్రభుత్వం.. నిర్లక్ష్యం చేసిన పథకాలను... కూటమి ప్రభుత్వం అందిపుచ్చుకుని.. ప్రజలకు లబ్ధి చేకూరేలా వాటిని అమలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ మూకలు... సాక్షి పత్రికను అడ్డం పెట్టుకుని సంక్షేమ పథకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఇటువంటి విష ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని పిలుపునిచ్చారు.

## కృష్ణా జలాల్లో వాటా కోసం కొట్లాడిందే మేము

- కాంగ్రెస్-బీజేపీతో చర్చకు ఎక్కడికయినా సిద్ధం
- మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్, బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, గట్టు రాంచందర్ రావు ,చిలక మర్రి నరసింహ ,ఇంతియాజ్ అహ్మద్

**హైదరాబాద్:** సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలు అర్థరహితం. కేసీఆర్ ఏపీ కి కృష్ణా జలాలు తరాలించారని ఉత్తమ్ ఆరోపించడం ఆయన అవగాహన లేమికి నిదర్శనం. ఉత్తమ్ తెలిసి మాట్లాడారో తెలియక మాట్లాడారో అర్థం కావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది దాటింది ..అయినా ఉత్తమ్ సాగునీటి విషయాలపై అవగాహన పెంచుకోలేదు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొలి రోజుల్లోనే కేసీఆర్ ఆదేశం తో అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ జోషి సెక్షన్ 3 ప్రకారం కృష్ణా నీళ్ల పంపిణీ జరగాలని కేంద్రానికి లేఖ రాశారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యం లో కేసీఆర్ రాష్ట్రానికి అన్యాయం చేశారని ఉత్తమ్ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

కేసీఆర్ పదేళ్లు సీఎం గా ఉండి అదే పనిగా సెక్షన్ 3 ప్రకారం కృష్ణా నీళ్ల పంపిణీ జరగాలని ప్రధానికి ,మంత్రులకు లేఖలు రాశారు. సెక్షన్ 3 ప్రకారం ఏడాదిలో నీళ్ల పంపిణికి సంబంధించి ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకోలేదు కనుక సుప్రీం కోర్టు తలుపు తట్టాము. మళ్ళీ ట్రిబ్యునల్ విచారణకు కేంద్రం ఒప్పుకున్నది కనుకే సుప్రీం కోర్టులో కేసు ఉపసంహరించుకున్నాం. సెక్షన్ 3 ప్రకారం




అక్టోబర్ 2023 లో విచారణను బ్రిజేష్ ట్రిబ్యునల్ ప్రారంభించింది ఏదో ఇపుడే ప్రారంభమైనట్టుగా ఉత్తమ్ మాట్లాడుతున్నారు. కేసీఆర్ వివిధ సందర్భాల్లో కేంద్రం పై తెచ్చిన ఒత్తిడి ఫలితంగానే, సెక్షన్ 3 ప్రకారం నీళ్ల కేటాయింపు వాదనలకు మార్గం సుగమమం అయ్యింది. ఉత్తమ్ ముందు గా కేసీఆర్ రాసిన లేఖలు పరిశీలిస్తే ఆయనకు విషయాలు బోధ పడతాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సెక్షన్ 3 ప్రకారం కృష్ణా నీళ్ల ను పంచాలని మేము పార్లమెంట్ వెల్ లోకి వెళ్లి మరీ పోరాడాము.

తెలంగాణ సమస్యల గురించి అవగాహన లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ. బీజేపీ కూడా కృష్ణా జలాల పై అవగాహన లేకుండా మాట్లాడుతోంది. కృష్ణా జలాల పంపిణీ సెక్షన్ 3 ప్రకారం జరగాలని మేము చేసిన కృషిపై కాంగ్రెస్ బీజేపీలు చర్చకు రావాలి. ఎవరితో నైనా మేము చర్చకు సిద్ధం.

తెలంగాణ పై పూర్తి మనసు లగ్నం చేసి సమస్యలను లేవనెత్తే పార్టీ బీ ఆర్ ఎస్ మాత్రమే. పదేళ్లుగా కేసీఆర్ తెలంగాణ కు కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాకు చేసిన కృషి ప్రజల ముందుంది. కేసీఆర్ వివిధ సందర్భాల్లో కేంద్రం లోని ముఖ్యులకు రాసిన లేఖలను ఉత్తమ్ కు పంపుతాం.

# కౌలు రైతుల లెక్కలు తీశారా?

- పథకాల అమలుపై నిజామాబాద్ జిల్లా కలక్టరేట్ లో సమీక్షా సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- జిల్లాలో మైనారిటీల పథకాలను అమలు చేయడం లేదు
- రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లపై కీలక అంశాలను లేవనెత్తిన ఎమ్మెల్సీ కవిత

**నిజామాబాద్:** జిల్లాలో రేషన్ కార్డుల కోసం 1.2 లక్షల మంది మీ సేవ ద్వారా దరఖాస్తు చేశారు. కానీ కులగణన ఆధారంగా కేవలం 26 వేల మందికే రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిం చడం దారుణం. కేవలం 20 శాతం మందికే రేషన్ కార్డులు ఇస్తామనడం అన్యాయం. రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం స్పష్టం ఇవ్వాలి.

రేషన్ కార్డుల ఆదాయపు పరిమితిని గ్రామీణ ప్రాంతాలల్లో 2.5లక్షలకు, పట్టణ ప్రాంతాలో 3.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలి. ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఆగిపోయిన ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వాలి. గత ప్రభుత్వం చేసిన పనులను కొనసాగించాలి. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేయాలి. 4.43 లక్షలకుపై రైతు కూలీలు ఉంటే... ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద కేవలం 41 వేల మందికే పథకం వర్తింస్తుందని ప్రభుత్వం చెబుతోంది. కేవలం 10 శాతం భూమి లేని రైతు కూలీ లకు ఇవ్వడం సరికాదు. కేవలం కంటితుడుపుగా పథకం అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. పేదల పట్ల సానుభూతితో ప్రభుత్వం ఆలోచించాలి.




ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు విడుదల చేయాలి. రైతు భరోసా పథకాన్ని శాస్త్రీయంగా అమలు చేయాలి. ఏ రైతుకు రైతు భరోసా నిధులను ఎగవేసే ప్రయత్నం చేయవద్దు. రైతు భరోసా కింద ఏటా ఎకరానికి 15 వేల ఇస్తామని, 12 వేలకు ప్రభుత్వం కుదించింది. ఇచ్చిన హామీలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 40 శాతమే అమలు చేసినట్లు లెక్క. దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

కౌలు రైతుల సంబంధించిన లెక్కలు తీశారా ? కౌలు రైతులకు సాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా లేదా ? అన్ని పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు. గ్రామ సభల



ద్వారా లబ్దీదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాబట్టి గ్రామ సభల సమావేశం సమయంలో ఆడియో, వీడియో రికార్డు చేయాలి. నిజామాబాద్ జిల్లాలో మైనారిటీల పథకాలను అమలు చేయడం లేదు.

కాళేశ్వరం ప్యాకేజీ 21ఏ పనులను పూర్తి చేయాలి. దాశరథి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి. దాశరథిని పెట్టిన నిజామాబాద్ పాత జైలులో పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలి. పోలీస్ కమిషనర్ లేక నిజామాబాద్ ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీపడడం సరికాదు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభు త్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలి.

ఫ్లెమింగో ఫెస్టివల్ - 2025 సందర్భంగా బీవీ పాలెం వద్ద ఏర్పాటు చేసిన బోట్‌లో ఉత్సాహం ఉల్లాసంగా షికారు చేస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తున్న యువత, విద్యార్థిని, విద్యార్థులు. బోట్ షికారు చేస్తున్న ప్రతి ఒక్కరికి లైఫ్ జాకెట్ ఏర్పాటతో, గజ ఈతగాళ్లను, మెడికల్ క్యాంపు, మంచినీటి వంటి పలు ఏర్పాట్లు చేసి, అన్ని రకాల భద్రతా చర్యల నడుమ బోటు షికారు ఏర్పాట్లు చేపట్టిన జిల్లా యంత్రాంగం.

## క్యాబేజీతో ఆరోగ్యం పదిలం

నీటి శాతం ఎక్కువగా ఉన్న క్యాబేజీని ఈ మధ్య ఎక్కువమంది డైట్ లో వాడుతున్నారు. అయితే వాసన వస్తుందని చాలా మంది తినటానికి ఇష్టపడరు. కానీ క్యాబేజీలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పోషకాలు ఎక్కువగా ఉండే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శీతాకాలం ఎదురయ్యే ఎన్నో సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

- క్యాబేజీలో పాలీఫెనాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్నాయి.
- క్యాబేజీ నీటిలో ఇండోల్-3 కార్బోనైట్ అని పిలువబడే యాంటీఆక్సిడెంట్ ఉండటం వలన కాలేయం ఆరోగ్యంగా మెరుగవుతుంది.
- బరువు తగ్గటానికి, కంటి సమస్యలను తగ్గించడంలో క్యాబేజీ బాగా ఉపయోగపడుతుంది.
- రోగ నిరోధక శక్తి మెరుగు పడుతుంది.
- ఇన్ఫెక్షన్స్ రాకుండా శరీరాన్ని కాపాడుతుంది.
- చర్మం మృదువుగా కాంతివంతంగా మెరుస్తుంది.
- చర్మం పొడిబారకుండా ఉంటుంది.
- ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఎముకలకు అవసరమైన బలాన్ని అందిస్తాయి.
- రక్తహీనత సమస్య తగ్గడమే కాకుండా రక్త సరఫరా బాగుంటుంది.
- శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించి బరువు తగ్గటానికి సహాయపడుతుంది.
- క్యాబేజీ ఉడకబెట్టిన నీటిని తాగితే జీర్ణాశయంలో, పేగుల్లో పుండ్లు ఏర్పడకుండా నివారిస్తుంది.




\- ఆంజనేయులు
సీనియర్ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్

## కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి

- మాకు సంబంధం లేదన్న బీజేపీ

**న్యూఢిల్లీ:** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ దాడికి పాల్పడిందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానానికి ప్రచారం చేస్తుండగా కేజ్రీవాల్ కారుపై ఇటుకలు, రాళ్లతో దాడి చేశారని ఆ పార్టీ ఆరోపించింది. దాడికి సంబంధించిన వీడియోను కూడా పార్టీ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో షేర్ చేసింది. మరోవైపు, కేజ్రీవాల్ తన కారుతో ఇద్దరు యువకులను ఢీకొట్టారని బీజేపీ ఆరోపించింది.

అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ నేత పర్వేష్ వర్మ అనుచరులు



దాడి చేశారని శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. కేజ్రీవాల్ కారుపై రాళ్లు రువ్వారని పేర్కొంది. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీలో ప్రచారం చేస్తున్నప్పుడు ఆయనపై ఈ దాడి జరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి. స్థానికులు జోక్యం చేసుకుని దుండగులను తరిమి కొట్టినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

ఆమ్‌ఆద్మీ పార్టీ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఆరోపించిన దాడికి సంబంధించిన వీడియోను కూడా షేర్ చేసింది. ఓటమి భయంతోబీజేపీ భయాందోళనకు గురవుతోందని ఆ పార్టీ పేర్కొంది. అరవింద్ కేజ్రీవాల్‌పై దాడి చేసేందుకు బీజేపీ తన గూండాలను సిద్ధం చేసింది. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ గూండాలు కేజ్రీవాల్ ప్రచారం చేయకుండా ఇటుకలు, రాళ్లతో దాడి చేసి గాయపరి చేందుకు ప్రయత్నించారని ఆ పార్టీ ఆరోపించింది. ఈ పిరికి దాడికి కేజ్రీవాల్ భయపడరని ఆ పార్టీ పేర్కొంది. ఢిల్లీ ప్రజలు మీకు తగిన సమాధానం చెబుతారని హెచ్చరిస్తూ పోస్ట్ పెట్టింది ఆప్.

### మాపైనే ఆప్ దాడి: బీజేపీ

తమ కార్యకర్తలపై ఆప్ వర్గాలు దాడికి యత్నించాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ ఘటన తర్వాత బీజేపీ నేత పర్వేష్ వర్మ కూడా గాయపడినవారిని పరామర్శించేందుకు లేడీ హార్డింజ్ ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను పవ్రేష్ వర్మ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో షేర్ చేశారు. కేజ్రీవాల్ తన కారుతో ఇద్దరు బీజేపీ కార్యకర్తలను ఢీకొట్టారని ఆరోపించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 20, జనవరి 2025

# అర్హులైన ఉపాధి కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

- అధికారంలో ఉన్నప్పుడు కూలీలకు ఏకాన ఇవ్వకుండా ఇప్పుడు డిమాండ్లా?
- కోటీశ్వరులకు కొమ్ము కాసి..కష్టజీవులను విస్మరించారు
- అపోహలు వీడి కూలీలకు మంచి చేసే పథకాన్ని ప్రశంసించండి
- మాజీ మంత్రి హరీష్ రావు కు కౌంటర్ ఇచ్చిన మంత్రి సీతక్క



హైదరాబాద్: భూమి లేని ఉపాధి కూలీలకు భరోసా కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉపాధీ కూలీలకు రెండు దఫాల్లో ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవబోతుంది. యావత్ దేశం ఈ స్కీం పట్ల ఆసక్తి చూపుతుండగా.. తెలంగాణలోని కొన్ని రాజకీయ శక్తులు ఈ పథకంపై తప్పుడు గణంకాలతో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.

పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కూలీలకు ఏకాన ఇవ్వని నేతలు ఇప్పుడు వారిపై కపట ప్రేమ నటిస్తున్నారు. రూ. 500 కోట్ల ఆస్తులున్న వారికి సైతం రైతు బంధు ఇచ్చి..రెక్కల కష్టం తప్ప ఏలాంటి ఆస్తి పాస్తులు లేని కూలీలను పట్టించుకోలేదు. ఇప్పుడు కూలీలకు ఆర్థిక చేయుతనందిస్తుంటే చూసి ఓర్వలేక అక్కసు వెల్లగక్కుతున్నారు.

"భూమిలేని ఉపాధి హమీ రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు" అని మేనిఫెస్టో లో కాంగ్రెస్ స్పష్టంగా హమీ ఇచ్చింది. ఇచ్చిన హమీకి కట్టుబడి ఏలాంటి భూమిలేని ఉపాధి హమీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. "ఆసరా పెన్షన్ల"తో సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కుటుంబం యునిట్‌గా అమలవుతున్న నేపథ్యంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సైతం అదే నిబంధన వర్తిస్తోంది.

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న MGNREGA పోర్టల్ అధికారిక లెక్కల ప్రకారమే.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ వ్యాప్తంగా 48,13,966 జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలున్నాయి. ఇందులో 22.64 లక్షల కుటుంబాలు కనీసం ఒక్క రోజు కూడా ఉపాధి పనుల్లో పాల్గొనలేదు. కేవలం జాబ్ కార్డు కలిగి ఉన్నంత మాత్రాన ఉపాధి కూలీగా పరిగణించలేము. కూలీ ద్వారా జీవనోపాధి పొందితేనే ఉపాధి కూలీగా పరిగణించబడతారు. తెలంగాణలో పేరుకు 48,13,966 జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలు ఉన్నప్పటికీ..అందులో కనీసం ఒక రోజు ఉపాధీ హామీ పనుల్లో పాలు పంచుకున్న కుటుంబాలు 25.50 లక్షల వరకు ఉన్నాయి. కనిష్టంగా 20 రోజుల పాటు ఉపాధి కూలీగా పని చేసిన కుటుంబాలనే.. ఉపాధి హామీ ఆధారిత కుటుంబాలుగా పరిగణించడంతో.. సుమారు 17.26 లక్షల వరకు కుటుంబాలే 20 రోజుల పనిని పూర్తి చేసుకున్నాయి. అయితే ఇందులో 11 లక్షల కు పైగా కుటుంబాలకు సొంత భూమి ఉండటంతో రైతు భరోసా లబ్ధిదారులుగా ఉన్నారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం... ఎలాంటి భూమి లేని 6 లక్షలకు పైగా ఉపాధి కూలీ కుటుంబాలుంటాయన్న అంచనాతో...ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. వీరితో పాటు అర్హత ఉన్న అన్ని కుటుంబాలకు ఈ పథకాన్ని విస్తరిస్తాం.

గత పాలనలో మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలతో, రాజకీయ పక్షపాతంతో వ్యవహరించకుండా..గ్రామ సభల్లోనే, ప్రజల సమక్షంలోనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులు గుర్తించబడుతారు. గ్రామ సభల నిర్ణయాలకు గౌరవం ఇస్తూ...ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అర్హత ఉన్న అన్ని ఉపాధి కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక చేయుత నిచ్చి అండగా ఉంటాం.

## ఎన్నారై బీఆర్ఎస్ యూకే కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్ కుమార్

- నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఎన్నారైల పాత్ర కీలకమని తెలిపిన మాజీ ఎంపీ వినోద్ కుమార్

లండన్: ఎన్నారై బీఆర్ఎస్ యూకే నూతన కార్యవర్గం తమ మొదటి సమావేశాన్ని జూమ్ కాల్ వేదిక నిర్వహించడం జరిగింది. ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జూమ్ కాల్ వేదిక ఆన్లైన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ ముఖ్యఅతిధిగా హాజరై తెలంగాణ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, అలాగే నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఎన్నారైల పాత్ర వంటి అంశాలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ఎఫ్డీసి మాజీ చైర్మన్ మరియు ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం కూడా ఈ సమావేశం లో హాజరయ్యారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నారైలతో ఇలా కలుసుకోవడం ఆనందంగా వుందనీ, కెసిఆర్ 2001లో టీ.ఆర్.యస్ పార్టీ అవిర్భావ సమయంలో మరియు తెలంగాణ ఉద్యమానికి ఎల్లపుడూ వెనుదన్నుగా నిలబడ్డది ఎన్నారైలే అని గుర్తు చేశారు. ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే అంటే తనకు ప్రత్యేక అభిమానం అనీ, ఎందుకంటే తెలంగాణ ఉద్యమ సమయంలో మీరు వహించిన పాత్ర గొప్పదని తెలిపారు.

ఉద్యమ సమయములో కూడా ఈ కాన్ఫరెన్స్ కాల్స్ ద్వారా మాట్లాడుకునే వాళ్లమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి, కెసిఆర్ సీఎంగా లేని తెలంగాణను ప్రజలు ఊహించుకోలేకపోతున్నారని, వారి నాయకత్వాన్ని కోల్పోయి నందుకు ప్రజలు బాధపడ్తున్నట్టు వినోద్ తెలిపారు.

కేసీఆర్ నాయత్వంలో అన్ని రంగాల్లో మనం ఎంతో అభివృద్ధి సాధించామని, కేంద్ర ప్రభుత్వంలోని వివిధ సంస్థలు లెక్కలతో సహా మన అభివృద్ధిని అభినందిస్తూ అవార్డ్స్ కూడా ఇవ్వడం జరిగిందని. కానీ ప్రస్తుతం తెలంగాణ దేశంలో చెప్పుకోతగ్గ స్థాయిలో లేదని తెలిపారు. ఎన్నారై బీ.ఆర్.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం సభ్యులందరితో మాట్లాడుతూ..ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సర కాలం పూర్తయినా, హామీలిచ్చిన ఏది కూడా అమలు చేయకపోవడం, రాష్ట్రంలో ఒక అరాచక పాలన కొనసాగించడం, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ఇలా రాష్ట్రాన్ని మళ్ళీ ఇరవై సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్తున్న సందర్భంగా రానున్న రోజుల్లో బాధ్యత గల బీ.ఆర్.యస్ కార్యకర్తలుగా ప్రజల పక్షాన నిలబడి సోషల్ మీడియా వేదికగా, అలాగే లండన్ లో ప్రత్యేక నిరసన కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు.

అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చే ప్రతీ పిలుపుకి స్పందించి అన్ని కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని నిర్ణయించినట్టు, రానున్నరోజుల్లో కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా ప్రశ్నిస్తామని క్షేత్రస్థాయిలో నాయకులని కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అండగా ఉంటామని, ముఖ్యంగా సోషల్ మీడియా వేదిక ద్వారా ఉధృతంగా కాంగ్రెస్ పార్టీని నిలదీసి వీరి అరాచక పాలనను మోసాలను ఎండగట్టి ప్రజలకు దేశానికి తెలిసేలా చేస్తామని తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఎన్నారై బీ.ఆర్.యస్ సెల్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కూర్మాచలం, అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు హరి గౌడ్ నవాపేట్, సతీష్ రెడ్డి గొట్టిముక్కుల,సత్య మూర్తి చిలుముల, జనరల్ సెక్రటరీ రత్నాకర్ కడుదుల, అడ్వైసరీ బోర్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ జెల్ల & గణేష్ కుప్పాల, కార్యదర్శులు సతీష్ రెడ్డి బండ, సురేష్ గోపతి, అబ్దుల్ జాఫర్, కార్యదర్శి - ఐటీ, మీడియా & పీఆర్ రవి ప్రదీప్ పులుసు, కమ్యూనిటీ అఫైర్స్ చైర్మన్ రమేష్ ఇస్సంపల్లి, లండన్ ఇంచార్జ్ సత్యపాల్ రెడ్డి పింగలి, సంయుక్త కార్యదర్శులు నవీన్ మాదిరెడ్డి, ప్రశాంత్ రావు కటికనేని, రామకృష్ణ కలకుంట్ల, సోషల్ మీడియా కన్వీనర్స్ సాయిబాబా కోట్ల, అంజన్ రావు, ఈవెంట్స్ ఇంచార్జ్ తరుణ్ లునావత్ మరియు ముఖ్య సభ్యులు పవన్ గౌడ్, నర్సింగ రావు వున్నారు.

## యోగ్యమైన భూములకు షరతులు లేకుండా ఎకరానికి 12 వేల రూపాయలు

- వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి 12 వేలు
- అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు
- గ్రామసభల్లో నిష్పక్షపాత ఎంపిక
- ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం: ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుంది. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వబోతున్నాం. రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేలు ఇస్తాం. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపో హలు, అనుమానాలు పెట్టుకోకండి గ్రామ సభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది.

ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాను. ఎర్రుపాలెం మండలంలో ఉన్న చెరువులు అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాము. ఎర్రుపాలెం మండలంలో టూరిజం అభివృద్ధితో స్థానిక ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో అర్బన్



పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీధ్రం, పేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాము. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్ లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామాన్ని సెంటర్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తాము. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మాణం చేసి పూర్వ వైభవం తీసుకువస్తాం.

## రేవంత్ రెడ్డికి పరిపాలన మీద పట్టు ఉందా లేదా?

- అధికారుల మీద మంత్రులకు పట్టు ఉందా లేదా ?
- అధికారుల బ్రోకర్ల లాగా మారిపోయి వేధిస్తున్నారు.
- 50 వేల నుండి 2 లక్షల వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నారు
- జవహర్ నగర్ కూల్చివేతలపై ఈటల రాజేందర్



హైదరాబాద్: పేదల జోలికి వస్తె చూస్తూ ఊరుకోం. దీనికంటే దానికి రెడీ. ఎంత కొట్లడానికి అయిన సిద్ధం. బీ కేర్ఫుల్. నిజాం సర్కార్ కాదు. బాస్ ల ఆదేశాల మేరకు పనిచేసే అధికారులు, పోలీసులు మారకపోతే శిక్ష తప్పదు. ఈ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తున్నా...

బద్దం బాల్ రెడ్డి, దత్తాత్రేయ, నరేంద్ర అండగా నిలబడి పేదలకు ఇల్లు ఇప్పించారు. బీజేపీ నాయకులు పేదలకు అండగా ఉన్న చరిత్ర ఉంది. నిర్బంధలకు ఎదిరించి నిలబడ్డారు. ఆ గూడు చెదరగొట్టాలని ప్రయత్నిస్తే ఖబర్దార్. మా పార్టీ ఎదుగుదుల ఇష్టం లేనివారు అబద్దాల పుట్టిస్తారు. అలాంటి వాటిని మేము పట్టించుకోము.

మల్కాజిగిరిలో ఓడిచడం నీ జేజమ్మ తరం కాదు అని అప్పుడు చెప్పిన. ఇప్పుడు చెప్తున్నా.. రాబోయే రోజుల్లో బీజేపీనీ ఓడించడం ఎవరి తరం కాదు. రేపటి శకం బిజెపిది. 7-10 శాతం లంచం ఇస్తే తప్ప బిల్లు బయటకు రాని పరిస్థితి. ఇళ్ళల్లో ఉండేవాళ్ళు కూడా దుఖానాలు తెరిచారు. అత్యంత అసమర్థ, అవినీతి, సమన్వయం లేని పాలన రేవంత్ రెడ్డి పాలన. మళ్ళీ అధికారంలోకి వస్తామో లేదో అని అందినకాడికి దండుకుంటున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి.. 3 నెలలు పాటు హైడ్రా పేరిట పెదల ఇల్లు కూలగొట్టారు. ఇప్పుడు బస్తీల్లో ఉన్న ఇళ్ళ మీద పడ్డారు. దేశంలో అతిపెద్ద, పురాతన స్లమ్ బాలాజీనగర్, జవహర్ నగర్. ఇక్కడ దేశవ్యాప్తంగా వచ్చిన వారు 1985 నుండి ఇక్కడ పిల్లలతో నివాసం ఉంటున్నరు. వీరు కూరగాయలు, పళ్ళు అమ్ముకొని, బట్టలుతికి, బోల్లు తోమి బ్రతుకుతున్నారు. చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. తెలంగాణ, యుపి, బెంగాల్, బీహార్, ఆంధ్రా వాళ్ళు ఉంటారు. వీరంతా ఇళ్లు కొనుక్కొని ఉంటున్నారు.

1941లో సైనికులకోసం 5977.3 ఎకరాల భూమిని 4 లక్షల యాభై వేలకు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం సేకరించి ఇచ్చింది. ఈ భూమి 1948 వరకు సికింద్రాబాద్ ఎస్టేట్ ఆఫీసర్ అదీనంలో ఉండేవి. నిజాం పాలన అంతం అయ్యి స్వాతంత్రం వచ్చాక.. సైనికులకు సొసైటీకీ 1951 MEOకు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేర్ టేకర్ గా మాత్రమే నియమించింది. ఈ భూమికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. రక్షణ శాఖకు సంబంధించిన భూమి.

సైనికులు అమ్ముకుంటే పేదలు కొనుక్కున్నారు. 1994 గుడిసెలు కూల్చివేయాలని అప్పటి రెవెన్యూ మంత్రి కమతం రామచందర్ అదేశలిస్తే టైగర్ నరేంద్ర నాయకత్వంలో ఎదురుతిరిగి ఆపేసారు. మళ్ళీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆ ఇల్లు కూలగొట్టలని చూస్తున్నారు. రెవెన్యూ అధికారులు, రియల్ ఎస్టేట్ బ్రోకర్ల ఆగడాలు పెరిగిపోయాయి. ఎప్పుడు కూలగొడతారో అని భయపడుతున్నారు. 1998 అరుంధతి నగర్లో 1705 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకున్నవారికి భూములు ఇచ్చారు. ఆ ఇళ్లను ఇప్పుడు కూలుస్తారట.మాజీ సైనికులు కోర్టుకు పోతే రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టి కాయలు వేసింది. అయినా బుద్ధి రాలేదు. ఇక్కడ ఎంపీగా గెలిచిన నీకు బాలాజీ నగర్ బాధలు తెలుసు కదా.. ఎందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు? పేదల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం. దీనికంటే దానికి రెడీ. ఎంత కొట్లడానికి అయిన సిద్ధం. బీ కేర్ఫుల్.

నిజాం సర్కార్ కాదు. బాస్ ల ఆదేశాల మేరకు పనిచేసే అధికారులు, పోలీసులు మారకపోతే శిక్ష తప్పదు.

దమ్ము ధైర్యం ఉంటే కోర్టులో ఆధారాలు సమర్పించండి. జవహర్ నగర్ కంపు వాసనతో ఉంటున్నారు, విషపు నీళ్ళతో ఇబ్బంది పడుతున్నారు. దిక్కులేని వారు మాత్రమే ఉంటున్న ప్రాంతం. కోటిన్నర జనాభా కి ఒకే డంప్ యార్డ్.. జవహర్ నగర్ డంప్ యార్డ్. కానీ 2 లక్షల మంది జీవితాలు విషతుల్యం చేస్తున్నారు. దీనిమీద మా బీజేపీ గ్రీన్ ట్రిబ్యునల్ కి వెళ్ళింది. ప్రభుత్వాన్ని ఆదేశించిన పట్టించుకోవడం లేదు..

కాళేశ్వరం నోటీసుల గురించి..

మిడిమిడి జ్ఞానం ఉన్నవారు, ప్రోటోకాల్ తెలియని వారు మాట్లాడుతుంటారు. అన్ని డిపార్ట్మెంట్ బిల్లులు విడుదల చేయాల్సిన భాధ్యత ఫైనాన్స్ డిపార్ట్మెంట్ మీద ఉంటుంది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ సైదిరెడ్డి, మురళీధర్ గౌడ్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సత్యం, భూములకు సంబంధించిన ఇమాన్యుల్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్లతో సహవాసం యమా డేంజర్



ఇంటర్నెట్, సోషల్ మీడియా కారణంగా చాలా మంది పొద్దస్తమానం స్మార్ట్ ఫోన్లతోనే గడిపేస్తున్నారు. రాత్రి చాలా సేపు దానితోనే గడుపుతూ ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయమే ఆలస్యంగా మేల్కొనడం, లేవగానే ఫోన్ పట్టుకుని కూర్చోవడం వంటివి సాధారణమైపోయాయి. దీని కారణంగా మన మెదడు మొద్దుబారిపోతోందని... ఆలోచనా శక్తి, ఏకాగ్రత తగ్గిపోతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే రోజూ పొద్దునే కొన్ని రకాల అలవాట్లను చేసుకుంటే... మెదడు చురుకుగా మారుతుందని వివరిస్తున్నారు.

### రోజూ దాదాపు ఒకే సమయంలో నిద్రలేవడం

ఎవరైనా సరే రోజూ దాదాపు ఒకే సమయంలో నిద్ర లేవడం వల్ల మన శరీరంలోని జీవగడియారం (సర్కాడియం రిథమ్) సరిగా సెట్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుందని వివరిస్తున్నారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని స్పష్టం చేస్తున్నారు.

### యోగా లేదా స్ట్రెచింగ్ వ్యాయామాలు, మెడిటేషన్ చేయండి

ఉదయమే కాసేపు యోగా లేదా కండరాలను సాగదీసే స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు విడుదల అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ధ్యానం (మెడిటేషన్) చేయడం వల్ల కూడా ప్రయోజనం ఉంటుందని పేర్కొంటున్నారు. వీటితో శరీరంలో ఒత్తిడి తగ్గి, అప్రమత్తత పెరుగుతుందని వివరిస్తున్నారు. దీనితో రోజంతా మెదడు, శరీరం చురుకుగా ఉంటాయని స్పష్టం చేస్తున్నారు.

### మీ ఆలోచనలు, లక్ష్యాలను రాసుకోవడం...

రోజూ ఉదయం నిద్రలేచిన కొంతసేపటి తర్వాత ఆ రోజుకు సంబంధించి మీరు చేయాల్సిన పనులు, ఆలోచనలు, లక్ష్యాలను రాసిపెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇది మీలో ఒత్తిడిని తగ్గించి, సమస్యలను పరిష్కరించుకోగల శక్తిని పెంచుతుందని... కొత్త ఆలోచనలను కలిగిస్తుందని వివరిస్తున్నారు. ఉదయమే ఫ్రెష్ గా తగిన నిర్ణయాలు తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

### ఏదైనా చదవడం... ప్రాక్టీస్ చేయడం...

ఉదయమే ఏదైనా చదవడం, నేర్చుకోవడం, పజిల్స్ సాల్వ్ చేయడం వంటివి మెదడు షార్ప్ అవడానికి తోడ్పడతాయని నిపుణులు తేల్చి చెబుతున్నారు. మెదడులో కొత్త సమాచారం స్టోర్ అవడం, సృజనాత్మకంగా ఆలోచించడం ద్వారా ఉత్సాహంగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

### సరైన పోషకాహారం తీసుకోవడం...

ఉదయమే శరీరానికి, మెదడుకు తగిన శక్తిని అందించగల సరైన పోషకాహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రొటీన్లు తగిన మోతాదులో ఉండేలా చూసుకుంటే... రోజంతా ఉత్సాహంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

### ఉదయమే కాసేపు ఎండలో గడపండి

రోజూ ఉదయమే కాసేపు ఎండలో గడిపితే.. శరీరంలో సెరటోనిన్ హార్మోన్ ఉత్పత్తి పెరిగి రోజంతా ఉత్సాహంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఉదయపు ఎండలో యోగా, వ్యాయామం, ధ్యానం వంటి చేయవచ్చని... దీనివల్ల రెండు రకాలుగానూ లాభం ఉంటుందని వివరిస్తున్నారు.

### పరగడుపునే కనీసం ఒక గ్లాసు నీళ్లు తాగండి

రాత్రంతా చమట, శ్వాస ద్వారా నీరు వెళ్లిపోయి ఉదయమే శరీరంలో కాస్త డీహైడ్రేషన్ పరిస్థితి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ఉదయమే కాలకృత్యాలు తీర్చుకున్నాక పరగడుపునే కనీసం ఒక గ్లాసు నీళ్లు తాగాలని సూచిస్తున్నారు. దీనితో శరీరంలో విష పదార్థాలు, వ్యర్థాలు బయటికిపోయి శుభ్రం అవుతుందని.. మెదడుకు చురుకుదానాన్ని ఇస్తుందని చెబుతున్నారు. గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలుపుకొని తాగడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుందని పేర్కొంటున్నారు.

### వ్యాయామం తప్పనిసరిగా చేయండి

రోజూ ఉదయమే తప్పనిసరిగా కొంతసేపు వ్యాయామం చేయండి. వేగంగా నడవడం (బ్రిస్క్ వాక్), లేదా చిన్నపాటి వ్యాయామాలు చేసినా శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. మెదడుకు ఆక్సిజన్ తగిన స్థాయిలో అందుతుంది. అంతేగాకుండా వ్యాయామం వల్ల శరీరంలో బ్రెయిన్ డిరైవ్డ్ న్యూరోట్రాపిక్ ఫ్యాక్టర్ విడుదల అవుతుంది. ఇది జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను, నేర్చుకునే శక్తిని మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

- ఇనగంటి రవికుమార్

## విదుర నీతి

జీవితం ప్రశాంతంగా గడపాలని ప్రతి వ్యక్తీ కోరుకుంటాడు. సమాజంలో శాంతి ఉన్నప్పుడే ప్రజలు సుఖంగా ఉంటారు. ఇందుకు నీతినియమాలు తోడ్పడతాయి. నీతి తప్పిన సమాజంలో అశాంతి నెలకొంటుంది. మన సాహిత్యం లోక క్షేమాన్ని కోరుకొంటుంది.

భారతీయ ధర్మశాస్త్రాలు మానవుడు ఎలా జీవిస్తే సమాజానికి మేలు జరుగుతుందో చెబుతాయి. ఈ గ్రంథాలను రచించినవారు మహర్షులే! యుగధర్మాలను బట్టి ఈ ధర్మశాస్త్రాలు విభిన్న మార్గాలను మనకు సూచిస్తాయి. కృతయుగంలో మనుధర్మ శాస్త్రం, త్రేతాయుగంలో గౌతమస్మృతి, ద్వాపరంలో శంఖలిఖితుల స్మృతి- ప్రామాణికాలు. కలియుగంలో పారాశర్య స్మృతిని పాటించాలని రుషులు భావించారు.

మారుతున్న కాలాన్ని బట్టి కొన్ని నీతుల గురించి అభిప్రాయాలూ మారుతున్నాయి. కొన్ని మాత్రం యుగాలు మారినా మారవు.

ఎప్పటికీ సమాజానికి ఉపయోగపడే నీతులు చెప్పినవారిలో విదురుడు ముఖ్యుడు. ఒక దాసికి, వ్యాసుడికి జన్మించిన విదురుడు ధృతరాష్ట్రుడికి తోడుగా ఉంటూ హితోక్తులు చెబుతూ, పాండవుల మేలు కోరుతూ ఉండే కృష్ణభక్తుడు. రాయబారానికి శ్రీకృష్ణుడు వెళ్ళినప్పుడు ఎవరి ఇంట్లోనూ భోజనానికి అంగీకరించడు. విదురుడి ఆహ్వానాన్ని మన్నించి అతడి ఇంటికి మాత్రం వెళ్ళాడు. విదురుడు భక్తితో స్వయంగా తానే కృష్ణుడికి ఆహారం తినిపించాడు. భక్తి పారవశ్యంతో ఒడలు మరచి, అరటిపండు తొక్క ఒలిచి దాన్నే కృష్ణుడి నోటికి అందించి, లోపలి పదార్థాన్ని పారవేశాడు! విదురుడి నిర్మల భక్తికి ఇది నిదర్శనం.

సంజయుడు పాండవుల వద్దకు రాయబారానికి వెళ్ళివచ్చిన తరవాత, ధృతరాష్ట్రుడివి అన్నీ అధర్మ కృత్యాలేనని అధిక్షేపించాడు. అప్పటి నుంచి మానసిక క్షోభతో ధృతరాష్ట్రుడికి నిద్రపట్టలేదు. విదురుణ్ని పిలిచి మంచి మాటలతో తన మనసుకు ప్రశాంతత కలగజేయమన్నాడు. విదురుడు ముందుగా నిద్ర పట్టనివాళ్లెవరో చెబుతాడు. 'బలవంతుడితో విరోధం పెట్టుకున్న వాడికి, సంపద పోగొట్టుకున్న వాడికి, కాముకుడికి, దొంగకు నిద్ర ఉండదు' అని అంటాడు. విదురుడి నీతులకు ఏ యుగంలోనైనా విలువ అలాగే చెక్కుచెదరకుండా ఉంటుంది!

జ్ఞానులు ఎలా ప్రవర్తిస్తారో, మూరు?లు ఎలా ఉంటారో విదుర నీతులనుబట్టి చక్కగా తెలుసుకోవచ్చు. తనకు అందనిదాన్ని గురించి



ఆరాటపడనివాడు, పోయినదాన్ని గురించి విచారించనివాడు, ఆపదలో సైతం వివేకం కోల్పోనివాడే జ్ఞాని. అధికమైన సంపద, విద్య ఉన్నప్పటికీ ఉత్తముడు వినయంగానే ఉంటాడు.

మూర్ఖుడు వెంటనే చేయవలసిన పనిని అడుగడుగునా అనుమానిస్తూ, ఆలస్యంగా చేస్తాడు. అతడు తాను తప్పుచేసి, ఎదుటివాణ్ని నిందిస్తాడు. ధనం లేకుండా కోరికలు పెంచుకోవడం, సమర్థత లేకపోయినా ఇతరులపై మండిపడటమనే ఈ రెండూ మనిషిని కృశింపజేస్తాయి. 'మధుర పదార్థం నలుగురికీ పంచకుండా ఒక్కడే భుజించకూడదు. ఏదైనా కష్టం వచ్చినప్పుడు ఒక్కడే కూర్చుని బయటపడే ఉపాయం ఆలోచించకూడదు. అందరూ నిద్రపోతుంటే ఒక్కడే మెలకువతో ఉండకూడదు. మానవుడికి ఆరు సుఖాలున్నాయి. అవి ఆరోగ్యం, ధనసంపాదన, ప్రియురాలైన భార్య, చెప్పినట్లు వినే పుత్రుడు, సంపాదనకు పనికివచ్చే విద్య!' అని విదురుడు విశదీకరించాడు.

సమాజానికి ఎప్పటికీ పనికొచ్చే విధంగా ఉపదేశించిన విదుర నీతులు అజరామరాలు. అందుకే భారతానికి 'ధర్మశాస్త్రం' అనే పేరు వచ్చింది!

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, జనవరి 2025 ||

## ముఖ్యమంత్రి హామీలకు 24 గంటల్లోనే కార్యరూపం

- పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసిన జిల్లా కలెక్టర్

**కడప:** మైదుకూరు పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్తూర్ల విష్ణు వందన కుటుంబానికి.. ఇచ్చిన హామీలను 24 గంటల్లోపే తీర్చేందుకు.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మరింత బలం చేకూరేలా.. రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందిన వినతుల పట్ల జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తక్షణమే స్పందించారు.
వినతులు అందిన 24 గంటల్లోపే అర్జీదారులకు పరిష్కార నివేదికను అందివ్వడం జరిగింది.






## శ్రీవారికి రూ.6 కోట్ల భూరి విరాళం

**తిరుమల:** శ్రీవారికి చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడు రూ.6 కోట్ల భూరి విరాళం ఇచ్చారు. ఆదివారం ఉదయం కుటుంబ సమేతంగా తిరుమలకు వచ్చిన వర్ధమాన్ జైన్, రూ.6 కోట్లకు సంబంధించిన డీడీలను తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. ఇందులో రూ.5 కోట్లు ఎస్వీబీసీ కోసం ఇవ్వగా, రూ.కోటి గోసంరక్షణ ట్రస్టుకు విరాళంగా అందజేశారు.

## పలు నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించిన జగన్



**తాడేపల్లి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఏపీలో పలు నియోజకవర్గాలకు సమన్వయ కర్తలను నియమించారు. చోడవరం నియోజకవర్గ సమన్వయకర్తగా గుడివాడ అమర్నాథ్, మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్తగా బూడి ముత్యాల నాయుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్తగా మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), గాజువాక నియోజకవర్గ సమన్వయకర్తగా తిప్పల దేవన్ రెడ్డిని నియమించారు.
పి.గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్తగా గన్నవరపు శ్రీనివాస రావు, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా కరణం ధర్మశ్రీ, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వరికూటి అశోక్ బాబుకు అవకాశం లభించింది.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యేపై రాప్తాడు పోలీసులు కేసు

- దుష్ప్రచారంపై ఐటీ యాక్ట్ సెక్షన్లు!

**రాప్తాడు:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సోదరుడు చందుపై రాప్తాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనపై బీఎన్ఎస్ 75, 79, 351(2), 196, 352, 353 సెక్షన్ల కింద కేసు మరియు ఐటీ యాక్ట్ 67 కింద కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది.



చందు, గత ప్రభుత్వంలో అనంతపురం జిల్లా రాప్తాడు ఎంపీడీవో ఆఫీసులో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో, మొద్దు శ్రీనుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక్క మాట చెప్పి ఉంటే చంద్రబాబు, ఆయన కుటుంబాన్ని చంపేవాడని కూడా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై నాటి టీడీపీ నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు, అయితే అప్పట్లో పోలీసులు టీడీపీ శ్రేణుల ఫిర్యాదులను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, టీడీపీ బీసీ నేతలు అనంతపురం ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## గ్రంథాలయ పరిషత్ చైర్మన్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ల తొలగింపు

**అమరావతి:** గత ప్రభుత్వ కాలంలో నియమితులై కొనసాగుతున్న ఏపి గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మరియు మెంబర్, అలాగే విజయనగరం, పశ్చిమగోదావరి, కడప, చిత్తూరు జిల్లాల గ్రంథాలయ చైర్మన్లను తక్షణమే తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## భారత్ ఖోఖో జట్టు... శభాష్

- క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రశంస

**ఢిల్లీ:** భారత్ వేదికగా ఢిల్లీలో జరిగిన ఖోఖో ప్రపంచ కప్ పోటీలలో విజేతగా నిలిచిన భారత జట్టుకు ఏపీ క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో 19 దేశాల జట్లు పాల్గొన్నాయని, ఉత్తమ ప్రతిభ కనబరిచి భారత్ జట్టు విజేతగా నిలవడం ప్రశంసనీయమన్నారు.

## అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** సమాజం అభివృద్ధి చెందాలన్నా, వ్యాపారాలు అభివృద్ధి చెందాలన్నా ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలం, వేంపాడు వద్ద గల ఆజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం ముండ్లమూరు మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు అమర శ్రీరామ్ మూర్తి ప్రమాణస్వీకార



కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. వ్యాపారాలకు కేరాఫ్ గా ఆర్యవైశ్యులు ఉన్నారు అంటే అతిశయోక్తి లేదు. ఏ గ్రామంలో చూసిన ఆర్యవైశ్యులు వ్యాపారం చేస్తూ ఆ గ్రామ అభివృద్ధికి, ఆ ప్రాంతా అభివృద్ధికి దోహద పడుతుంటారు. మారిన కాలంలో ఆర్యవైశ్యుల కు దీటుగా కొందరు వ్యాపారం లోకి వచ్చినప్పటికీ, ఆర్యవైశ్యులకు ఉన్న కమిట్మెంట్ ఇతర వర్గాలకు ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే వ్యాపారం సక్రమంగా జరిగేందుకు ప్రభుత్వాల సహకారం అవసరం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత డాక్టర్ లలిత్ సాగర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోట హనుమంత రావు, టీడీపీ ఆర్యవైశ్య నాయకుడు బొగ్గవరపు సుబ్బారావు, నియోజకవర్గంలోని వివిధ హెూదాల్లో ఉన్న ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలపై కేంద్రం జోక్యం ప్రభుత్వానికి సిగ్గుచేటు

- కేంద్ర సర్వీసుల అధికారి సమీక్ష ఉత్తర్వులను అడ్డుకున్నారు
- అమిత్ షా కాళ్ళావేళ్ళాపడి కేంద్రం జోక్యంను రద్దు చేయించుకున్నారు
- తిరుమలపై ఎర్రచందనం స్మగ్లింగ్
- టీటీడీ మాజీ చైర్మన్, వైయస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి ధ్వజం

**తిరుపతి:** పవిత్రమైన తిరుమలలో జరుగుతున్న అనాచారాలపై కేంద్రం జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని టీటీడీ మాజీ చైర్మన్, వైయస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి ధ్వజమెత్తారు.

తిరుపతిలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో తిరుపతిలో తొక్కిసలాట, తిరుమలలో అగ్నిప్రమాదం, శ్రీవారి పవిత్రతను దెబ్బతీసేలా జరుగుతున్న వ్యవహారాలపై కేంద్ర డిజాస్టర్ మేనేజ్ మెంట్ నుంచి సమీక్షకు ఉన్నతాధికారుల బృందం రానున్నదని తెలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు భయపడ్డారని అన్నారు. దీనిని అడ్డుకునేందుకు విజయవాడకు వచ్చిన అమిత్ షా కాళ్ళావేళ్ళా పడి ఈ ఉత్తర్వులను రద్దు చేయించుకున్నారని ఆరోపించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

తిరుపతిలో జరిగిన ఘటనలపై కేంద్రం విచారణకు, సమీక్షకు ఆదేశించింది అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రికి అవమానం. వెంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను సర్వనాశనం చేశారని కేంద్రం చాలా సీరియస్‌గా స్పందించింది. వెంటనే దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు నిన్న అమిత్ షా విజయవాడ పర్యటనకు వచ్చిన సందర్భంలో ఆయన ముందు సాగిలపడి, ప్రాదేయపడి ఆ సమీక్షను రద్దు చేస్తున్నట్లుగా మరో ప్రకటన చేయించుకున్నారు.

మొదట ఒక సీనియర్ అధికారి నుంచి తిరుమల వ్యవహారాల్లో సమీక్షకు అధికారుల బృదంను పంపుతున్నామని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. రాత్రికి రాత్రే ఎటువంటి అధికారిక సంతకాలు లేకుండానే ఈ సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు మినిస్ట్రీ ఆఫ్ హెూం అఫైర్స్ నుంచి కంట్రోల్ రూం ఆఫీసర్ పేరుతో రెండోసారి ఆదేశాలు వచ్చాయి.

మొదట వచ్చిన సమీక్ష ఆదేశాలను అషీశ్ వి గవాయ్ డైరెక్టర్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ సంతకంతో మినిస్ట్రీ ఆఫ్ హెూం అఫైర్స్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ ను సమీక్షకు పంపుతున్నామని చాలా స్పష్టంగా పేర్కొన్నారు. శ్రీవారి సన్నిధిలో జరుగుతున్న అపచారాలకు, దుర్ఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో అధికారికంగా సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలంటూ ఈ నెల 17వ తేదీన ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

దానిపై వెంటనే నిన్న అమిత్ షా రాగానే చంద్రబాబు, ఆయన బృందం ఆయన ముందు మొరపెట్టుకుని రాత్రి పొద్దుపోయిన



తరువాత కంట్రోల్ రూం ఆఫీస్ నుంచి ఈ రకమైన ప్రకటనను విడుదల చేయించుకున్నారు. అంటే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నాడో అర్థమవుతోంది. నిజాలు ఎప్పటికీ బయటకు రానివ్వకుండా, శాశ్వతంగా సమాధి చేసే పనులు చేస్తున్నారు. ఈ అపచారాలకు శ్రీవారే శిక్షిస్తారు.

దర్శనంకు వచ్చేందుకే ఒక అధికారి ఇలా ఆదేశాలు జారీ చేశారంటే తెలుగుదేశం పార్టీకి అనుకూల పత్రిక రాసింది. కేంద్ర సర్వీసులకు చెందిన ఉన్నతాధికారి దర్శనం కోసం రావాలంటే, అందుకు సమీక్షా సమావేశంను అడ్డు పెట్టుకోవాల్సిన అవసరం ఉందా? రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కేంద్రం జోక్యం చేసుకుందనే వాస్తవాన్ని వక్రీకరించడం కాదా?

మొదటి సారి కేంద్రప్రభుత్వం తిరుమలలో జరుగుతున్న దుష్టాంతాలపై సమీక్ష జరపాలని నిర్ణయించింది. ధార్మిక రాజధానిలో శిశుమరణాలు, కొండమీది చౌల్ట్రీ నుంచి ఒక బాలుడు కిందపడి చనిపోయాడు. మద్యం, మాంసాలు కొండమీదికి నిరంతరంగా సరఫరా అవుతున్నాయి. నిన్ననే తిరుమల కొండపై బిర్యాని తింటున్న ఘటనను భక్తులే గుర్తించి విజిలెన్స్ కు సమాచారం అందించారు.

వైకుంఠ ఏకాదశి కోసం వచ్చిన భక్తులకు సరైన ఏర్పాటు చేయకుండా, పదిగంటల పాటు ఒక పార్క్ లో బయటకు రానివ్వకుండా ఉంచారు. ఒక్కసారిగా వారిని క్యూలైన్లలోకి వదిలి, ఆరుగురు మృతి చెందేందుకు కారణమయ్యారు. విష్ణునివాసం వద్ద జరిగిన తొక్కిసాలటలో మరొకరు మృతి చెందారు. దీనికి చంద్రబాబు బాధ్యత తీసుకోవాలి. నామమాత్రంగా సమీక్ష చేసి, దీనికి ప్రధాన కారణమైన ఈఓ, అడిషనల్ ఈఓ, కలెక్టర్ పై చర్యలు తీసుకోకుండా, ఎస్పీని బదిలీ చేయడం, కిందిస్థాయి అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు.

అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి స్వామి వారి కన్నా చంద్రబాబు, లోకేష్ సేవలకే పరిమితమయ్యారు. వారు సిఫారసు చేసిన వారికి వీఐపీ దర్శనాలు చేయించడమే ఆయన పని. వైకుంఠ ఏకాదశికి సంబంధించి మూడు సార్లు పుష్పాలంకరణ చేస్తారు. కర్ణాటకకు చెందిన సునీత గౌడ అనే భక్తురాలు డెబ్బై లక్షల రూపాయలు ఖర్చు చేసి పుష్పాలంకరణ చేస్తే తీసిపారేశారు. దీనిపై ఆమె ఆలయం ముందే కన్నీరు పెట్టారు. దీనిపై అడిషనల్ ఈఓ చాలా చిన్న సంఘటనగా దీనిని కొట్టిపారేశారు.

తిరుమలో నాలుగు సార్లు ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. సనాతనధర్మ పరిరక్షకుడుగా చెప్పుకుంటున్న అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ దీనికి బాధ్యత వహించాలి. ఇంత ధైర్యంగా స్మగ్లింగ్ జరుగుతోందంటే దానికి మీ వైఫల్యం కారణం కాదా? మిమ్మల్ని చూసుకునే, ధైర్యంతో మీకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఇలాంటి పనులు చేస్తున్నారా?

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆరుగురు చనిపోయిన దుర్ఘటనపై వాళ్ళ బంధువులు ఆనందపడుతున్నారు, వెంకటేశ్వర స్వామి వారిని తీసుకువెళ్లారని ప్రకటనలు చేయడం దారుణం కాదా? ఆనాడు లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారంటూ తప్పుడు ప్రచారం చేశారు. దీనిపై సిట్ విచారణ జరుపుతున్నారు. ఏదీ దీనిపై ఇప్పటి వరకు ఎటువంటి వాస్తవాలను ఎందుకు వెల్లడించలేదు? తిరుమల తొక్కిసలాటపై న్యాయవిచారణ జరుపుతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటి వరకు దానిపై ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదు?

స్వామివారి మాడవీదుల్లో ఉద్యోగులే చెప్పులు వేసుకుని తిరుగుతూ పట్టుబడ్డారు. అంటే మీ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. టీటీడీలో అధికారుల మధ్యే సమన్వయం లేదు. చంద్రబాబు రూ.25 లక్షల పరిహారం ప్రకటిస్తే, దానిని ప్రభుత్వానికి బదులు, టీటీడీ నుంచి ఇప్పించారు. ఇదేనా చంద్రబాబు చిత్తశుద్ధి?

## పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం

- పసుపుకు రూ 15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలి
- దిగుమతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంత్రణ విధించాలి
- అప్పుడే పసుపు రైతుకు సంపూర్ణ ప్రయోజనం లభిస్తుంది
- ఎంపీ అర్వింద్ గాలి మాటలు మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలి
- మేము పసుపు బోర్డు డిమాండ్ చేసినప్పుడు అర్వింద్ రాజకీయాల్లోనే లేరు
- బోర్డు సాధనకు ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తడి చేశాను
- త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశాను
- నిజామాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నిజామాబాద్:** పసుపు బోర్డు ఏర్పాటును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. అయితే, క్వింటాలు పసుపుకు రూ. 15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పాడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణ న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు. తూతూమంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు, పరిశోధన సమర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు. పసుపు బోర్డునే ఏర్పాటు చేయాలని తాము కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తాము పసుపు బోర్డుపై డిమాండ్ చేసినప్పుడు బీజేపీ ఎంపీ అర్వింద్ రాజకీయాల్లో కూడా లేరని విమర్శించారు.ఆదివారం నాడు నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.

పసుపుబోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలున్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, ప్రొటొకాల్ ను పాటించలేదని, ఇది ప్రభుత్వ నియమనిబంధనలను విరుద్ధమని స్పష్టం చేశారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.

పసుపు బోర్డును ఏర్పాటు చేయాలంటూ 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశానని గుర్తు చేశారు. "పలువురు ముఖ్యమంత్రులను కలిసి పసుపు బోర్డు ఏర్పాటుకు మద్ధతుగా లేఖలు సేకరించాను. ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని రెండు సార్లు కలిసి బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. పార్లమెంటును అనేక సార్లు మాట్లాడడమే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ ప్రైవేటు మెంబర్ బిల్లును కూడా ప్రవేశపెట్టాను." అని వివరించారు.

బోర్డు ఏర్పాటు మాత్రమే కాకుండా కనీస మద్దతు ధరను ప్రకటించాలని, దిగుమతులపై నియంత్రణ విధించాలని కూడా కేంద్రానికి అనేక సార్లు వినతులు అందించానని అన్నారు. ఇలా తాను గతంలో త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని స్పష్టం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తడి తెస్తూనే పసుపు ఆధారిత పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి కృషి చేశానని తెలిపారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరిపోదని, మద్ధతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని చెప్పారు. ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవు తోందని, దాంతో రైతులు నష్టపోతున్నారని, కాబట్టి దిగుమతులను నియంత్రించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే ఇప్పుడు రెట్టింపయ్యిందని చెప్పారు. ఏటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

రకరకాల మాటలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టిన బీజేపీ ఎంపీ అర్వింద్ పై విరుచుకుపడ్డారు. గాలి మాటలు మాట్లాడడం మానేసి పసుపుకు మద్ధతు ధర సాధించాలని ఎంపీ అర్వింద్ కు సూచించారు. స్పైసెస్ బోర్డును బెంజ్ కారులాంటిదని, పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని గతంలో అర్వింద్ అన్నారని, పసుపును అవహేళన చేసిన అర్వింద్ కు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు.

ఎంపీ అర్వింద్‌కు వెకిలి మాటలు మాట్లాడడం అలవాటని, తాము పసుపు బోర్డు డిమాండ్ చేసే నాటికి అర్వింద్ అసలు రాజకీయాల్లో లేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన తండ్రిచాటు బిడ్డగా ఉన్నారని విమర్శించారు. "ఎంపీగా గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని అర్వింద్ బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డే బాగుటుందని అర్వింద్ అన్నారు.

స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది... పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారు. ఒకవేళ బెంజ్ కారు ఉంటే... అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లు ? ఎందుకు ఇంత వైరాధ్యంతో రకరకాల మాటలు చెబుతున్నారు ? ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలి." అని మండిపడ్డారు. తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్లే గతంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైందని, అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుందని, కానీ అది తన ఘనత అని ఆయన చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

కాగా, స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద గతంలో కేసీఆర్ 42 ఎకరాలు కేటాయించారని, ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, అక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు.

సమావేశంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బాజిరెడ్డి జగన్ , నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్, మాజీ చైర్మన్ అలీమ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## ప్రతిపక్షం నిలదీస్తే గానీ, ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించదా?

- ప్రజాపాలన దరఖాస్తులకు కూడా రేషన్ కార్డులు ఇస్తామనే ప్రభుత్వ ప్రకటన బిఆర్ఎస్ విజయం.
- మీ సేవా దరఖాస్తులు కూడా పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం
- దరఖాస్తులు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అని చెప్పడాన్ని స్వాగతిస్తున్నాం.
- పెరిగిన ద్రవ్యోల్బణం ఆధారంగా రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి పెంచాలని డిమాండ్ చేస్తున్నాం.
- మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్:** పేదలకు రేషన్ కార్డులు అందకుండా చేస్తున్నారని, కోతలు విధిస్తున్నారని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాయడంతో పాటు, పత్రికా సమావేశం నిర్వహించి నిలదీస్తే గాని ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కాలేదు. కులగణన దరఖాస్తులతో పాటు,ప్రజాపాలన దరఖాస్తులకు రేషన్‌కార్డులు ఇస్తామని చెప్పడం, ఇది తుది జాబితా కాదని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రభుత్వంపై ఒత్తిడి చేసి చెప్పించడం బిఆర్ఎస్ విజయం. ఆదాయ పెంపు విషయంలో ప్రభుత్వం మౌనంగా ఉండటం వల్ల లక్షల మంది నిరుపేద వర్గాలు రేషన్ కార్డులకు దూరం అవుతాయని మరొక్క సారి గుర్తు చేస్తున్నాం. కెసిఆర్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పొందేందుకు వీలుగా ఆదాయ, భూ పరిమితి నిబంధనల్లో మార్పులు చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారు. మాగాణి రెండున్నర ఎకరాలు, మెట్ట 5ఎకరాలుగా ఉన్న పరిమితిని మాగాణి మూడున్నరకు, మెట్ట ఏడున్నర ఎకరాలకు పెంచారు. దీనివల్ల లక్షల మంది నిరుపేదలకు రేషన్ కార్డు పొందే అర్హతను కేసీఆర్ ప్రభుత్వం కల్పించింది. పెరిగిన ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆదాయ పరిమితి తోపాటు భూ పరిమితి పెంచుతూ నిబంధనల్లో మార్పు చేయాలని తెలంగాణ ప్రజలపక్షాన ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నాం. తద్వారా ఆశాలు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్, ఔట్సో ర్సింగ్ ఉద్యోగులు, జర్నలిస్టులు.. ఇతర అల్ప ఆదాయ వర్గాలు, పేదాలు రేషన్ కార్డులు పొందే వీలు ఉంటుందని స్పష్టం చేస్తున్నాం. పల్లెల్లో అయినా పట్టణంలో అయినా కూలీ ఎక్కడైనా నిరుపేదే. కాబట్టి పల్లెలు పట్టణాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని, 20 రోజుల పనిదినాల నిబంధన తొలగించాలని, భరోసా పథకాన్ని ఉపాధి హామీకి లింకు చేయకుండా అర్హులైన అందరికీ వర్తింప చేయాలని కోరుతున్నాం. నిరుపేదలకు ఆసరాగా ఉండే రేషన్ కార్డు జారీ ప్రక్రియలో ప్రభుత్వం కోతలు విధించడం సరికాదని హితవు పలుకుతున్నాం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
07
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, జనవరి 2025 ||

# ప్రైవేటీకరణలో భాగంగానే ప్యాకేజీ ప్రకటన

- తాత్కాలికంగా ప్రలోభ పెట్టే కుట్రలో ఇది భాగం
- కార్మికులు, ప్రజల్లో ప్యాకేజీపై అనుమానాలున్నాయి
- ప్రైవేటీకరణ ఆగిపోయినట్టేనని ఎవరూ చెప్పడం లేదు
- ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాతో చెప్పించాలి
- తిరుపతి తొక్కిసలాట ఘటనపై హైకోర్టు సీజేకు లేఖ రాశాం
- సుమోటోగా స్వీకరించి దర్యాప్తు చేయాలని కూడా కోరాం
- విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం:** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసే కుట్రలో భాగంగానే కేంద్రం ప్యాకేజీ ప్రకటించి తాత్కాలికంగా ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. కూటమి పార్టీ నాయకులు సైతం ప్యాకేజీ గురించి మాట్లాడు తున్నారే తప్ప, ప్రైవేటీకరణ ఆగిపోయిందని చెప్పడం లేదని ఆయన గుర్తు చేశారు. ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రితో చెప్పిస్తే, స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగులతో పాటు, ప్రజల్లో ఉన్న అనుమానాలు తొలగి పోతాయని తేల్చి చెప్పారు. తిరుపతి తొక్కిసలాట ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణ చేయాలని హైకోర్టుకు లేఖ రాసినట్టు విశాఖలో మీడియాతో మాట్లాడిన బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

స్టీల్ ప్లాంట్‌కి ప్రకటించిన ప్యాకేజీపై ఇప్పటికే చాలామంది మేధావులు, ఆర్థిక నిపుణులతో చర్చించడం జరిగింది. కానీ ఎవరూ ప్రైవేటీకరణ ఆగిపోయినట్టేనని చెప్పడం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం ప్రకటించిన రూ. 11,440 కోట్ల సాయంపై మాతోపాటు స్టీల్ ప్లాంట్ కార్మికులకు చాలా అనుమానాలున్నాయని మళ్లీ చెబుతున్నాం.

ప్యాకేజీలో ఏదో మతలబు ఉంది. ప్రైవేటీకరణ చేసే క్రమంలో భాగంగానే ఈ ప్యాకేజీ ఇచ్చారని అనుమానంగా ఉంది. నాలుగు నెలలుగా ఉద్యోగులకు జీతాల్లేవు. ఇప్పుడు ప్రకటించిన సాయాన్ని ఉద్యోగుల జీతాల చెల్లింపులకు ఉపయోగించుకోవచ్చని కూడా ఎందుకు చెప్పడం లేదు. తాత్కాలికంగా ప్రలోభ పెట్టి ఈ ప్రాంత ప్రజలను మోసం చేసే కుట్రలో భాగంగానే ప్యాకేజీ ఇచ్చారనిపిస్తోంది. ప్లాంట్ విషయంలో కార్మికులు ఏ నిర్ణయం తీసుకున్నా వారికి వైఎస్సార్సీపీ మద్దతు ఇస్తుంది. స్టీల్ ప్లాంట్‌ని సెయిల్‌లో విలీనం చేయాలని, ప్లాంట్‌కి క్యాపిటివ్ మైన్స్ కేటాయించాలని మొదట్నుంచి వైఎస్సార్సీపీ డిమాండ్ చేస్తోంది.

### అమిత్‌షాతో ప్రకటన చేయించాలి

మొన్న జనవరి 8న ప్రధాని నరేంద్రమోదీ విశాఖలో పర్యటించినప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం.. అందరూ ఒకేవేదికపై ఉన్నప్పుడు, స్టీల్ ప్లాంట్ ప్యాకేజీని ప్రకటించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రైవేటీకరణ ఆగిపోయినట్టేనని కేంద్రం కానీ, సీఎం చంద్రబాబు కానీ ఎందుకు చెప్పలేకపోతున్నారు.

అందుకే కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాతో ఆ ప్రకటన చేయించాలి.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నామని ఆయనతో ఎందుకు చెప్పించలేకపోతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ నాలుగేళ్లు ఆగిపోవడానికి నాటి సీఎం వైఎస్ జగనే కారణమని



ప్యాకేజీ ప్రకటించే సమయంలో కేంద్ర మంత్రి కుమారస్వామి స్పష్టంగా చెప్పారు.

### తిరుపతి తొక్కిసలాటపై మరో లేఖ

తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో 6 మంది భక్తులు చనిపోవడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని తొలిరోజు నుంచీ వైఎస్సార్సీపీ చెబుతోంది. – టీటీడీ వైఫల్యం, ప్రభుత్వ ప్రచార ఆర్భాటం కారణంగానే ఆరుగురి నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని, దీన్ని హైకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపించాలని డిమాండ్ చేయడం కూడా జరిగింది.

సుమోటోగా తీసుకోవాలని కోరుతూ ఈ దుర్ఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలను సేకరించి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఇప్పటికే పంపించడం జరిగింది. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కూడా విన్నవించాం. తిరుమల విషయంలో ప్రచార ఆర్భాటం ఉండొద్దనే ఆ లేఖను మీడియాకు విడుదల చేయలేదు.

### తొలిసారి టీటీడీపై కేంద్రం జోక్యం

తిరుపతి తొక్కిసలాట ఘటనతోపాటు తిరుమలలో జరుగుతున్న ఘటనలపై నివేదిక పంపాలని కేంద్ర హెూంశాఖ టీటీడీని ఆదేశించింది. నిజాలు నిగ్గు తేల్చేందుకు కేంద్ర హెూంశాఖ అడిషనల్ సెక్రటరీని పంపుతున్నట్టు కేంద్రం సమాచారం కూడా ఇచ్చింది. టీటీడీ అంశాల్లో కేంద్రం జోక్యం చేసుకోవడం చరిత్రలో ఇదే మొదటిసారి.

అయితే శనివారం రాత్రి అమిత్‌షా తో జరిగిన డిన్నర్ మీటింగ్‌ను అడ్డం పెట్టుకుని ఆ విచారణ జరగకుండా చంద్రబాబు రద్దు చేయించారు.కాగా, తిరుపతి తొక్కిసలాట ఘటన పరువు ప్రతిష్టలకు సంబంధించిన విషయం కాదని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశమని మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు.

# వికసిత్ పంచాయత్ లక్ష్యంగా గ్రామాభివృద్ధికి ప్రణాళిక

- ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ, మహానాడు:** విజయవాడ పార్లమెంట్ పరిధిలోని 295 గ్రామాలను అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండే విధంగా ఎంపి కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం గురునానక్ కాలనీ ఓ ప్రైవేట్ హెూటల్ ఎన్.ఐ.ఆర్.డి ప్రతి నిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలను వికసిత్ పంచాయత్ దిశగా అభివృద్ధి చేయటానికి అమలు చేయాల్సిన ప్రణాళికను ఎంపి ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ కు వివరించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వున్న 295 గ్రామాలను రెండున్నర సంవత్సరాల్లోపు సమగ్ర అభివృద్ధి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపి కోరారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీశ గ్రామాభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ముందుగా పైలట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్టు ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి ఆరు గ్రామాలు ఎంపిక చేసి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి..నాలుగు నియోజకవర్గాలకు కలిపి 32 మందికి హైదరాబాద్‌లోని ఎన్.ఐ.ఆర్.డిలో శిక్షణ అందిస్తామన్నారు పదిహేను రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి మూడో తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఎన్.ఐ.ఆర్.డి మద్దతుగా నిలబడుతుందన్నారు.

వికసిత్ పంచాయత్ లక్ష్యంలో భాగంగా గ్రామాలను ఎనర్జీ సఫిషియేంట్ విలేజ్, హెల్తీ విలేజ్, చైల్డ్ వెల్ఫేర్ విలేజ్, వుమన్ ఎన్ పవర్మెంట్ విలేజ్, వుమెన్ ఫ్రెండ్లీ విలేజ్, పావర్టీ ఫ్రీ విలేజ్(పేదరికం లేని



గ్రామం) గా ఏ విధంగా తీర్చి దిద్దుకోవచ్చు అనే అంశం పై అవగాహన కల్పించటంతో పాటు స్వయం ఉపాధి రంగానికి సంబంధించి కూడా శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందుకున్న వారు వారి గ్రామాల్లో తయారు చేసే ప్రొడక్ట్స్ కి సంబంధించి ఎంపి కేశినేని శివనాథ్ పేరున్న పెద్ద సంస్థల తో మాట్లాడి మార్కెటింగ్, బ్రాండింగ్ విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, ఎన్.ఐ.ఆర్.డి అధికారులు దీలిప్ కుమార్ పాల్, మురళీకృష్ణ, ఓ.ఎస్.డి. వెంకటరత్నం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ పోరాటంతోనే 'ఉక్కు' ప్రవేటీకరణ ఆగింది

- గాదె వెంకటేశ్వరరావు

**గుంటూరు, మహానాడు:** విశాఖ ఉక్కు పరిశ్రమ కేవలం పరిశ్రమ కాదని, ఆంధ్రులు పోరాటం, త్యాగాలు చేసి సాధించుకున్నదని ఆంధ్రులకు, వారి మనోభావాలకు సంబంధించిన విషయమని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.



ఆంధ్రుల మనోభావాలను గౌరవించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమకు 11,440 కోట్లు కేటాయించడం ఎంతో హర్షణీయమని, వారికి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తరపున, గుంటూరు జిల్లా జనసేన పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి గుంటూరు జిల్లాకు ప్రత్యేక అనుబంధం ఉందని, విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉవ్వెత్తిన ఎగిసిన ఉద్యమంలో గుంటూరు జిల్లాకు చెందిన టి.అమృత రావు కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. వారు గుంటూరు జిల్లా కి చెందిన వారు కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ రోజున వారి కృషి, వారి త్యాగం నిర్వీర్యం కాకుండా పవన్ కల్యాణ్ వారి త్యాగాన్ని నిలబెట్టారని అన్నారు.



# సభ్యత్వంతో టీడీపీ కొత్త రికార్డు!

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల సమాజంలో ఒక మంచి గౌరవం లభిస్తుందని మాజీ మంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 26 న 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తక్కువ సమయంలోనే కోటి మందికి పైగా సభ్యత్వాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

టీడీపీ పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం పొందిన చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్‌ని, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యం, యడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయి బాబా పుల్లారావుని ఆయన నివాసంలో కలిశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి అభినందనలు తెలిపి సభ్యత్వ కార్డులు అందజేశారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, లభించే గౌరవం గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. రూ.100లు చెల్లించి తీసుకునే సభ్యత్వంతో రూ. 5లక్షల బీమా ప్రయోజనం లభిస్తుందన్నారు. దురదృష్టవశాత్తు ఏవైనా రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు, తెలుగుదేశం పార్టీ మృతుల కుటంబసభ్యులకు అండగా నిలుస్తుందని పుల్లారావు చెప్పారు.

# తనను గుర్తించడం కోసమే రేవంత్ విదేశీ పర్యటనలు

- ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులను రేవంత్ రెడ్డి బెదిరించారు.
- తెచ్చిన పెట్టుబడులు కేవలం 862 కోట్లు మాత్రమే
- రేవంత్ పర్యటనలతో రూపాయి లాభం లేదు.
- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



**హైదరాబాద్,మహానాడు:** రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటనలతో పెట్టుబడులు రాబోతు న్నాయని ప్రచారం చేస్తున్నారు. గతంలో అమెరికా,దావోస్ పర్యటనలతో పెట్టుబడులు తెచ్చామని అసత్య ప్రచారం చేశారు. ముఖ్యమంత్రిగా తనను గుర్తించడం కోసమే రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేస్తున్నారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న విధంగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉంది. గత సంవత్సరం దావోస్ పర్యటనకు వెళ్లి 40 వేల 232 కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చామని అన్నారు. రేవంత్ రెడ్డి పెట్టుబడుల ప్రకటనలు బూటకం. రేవంత్ రెడ్డి తెచ్చిన పెట్టుబడులు ఫేక్ పెట్టుబడులు. అదానీ కంపెనీ నుండి 12 వేల కోట్ల పెట్టుబడులు అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కేటీఆర్ ఎంఓయూ కుదుర్చుకున్న పెట్టుబడులను రేవంత్ రెడ్డి

తెచ్చినట్లుగా చెప్పారు. రేవంత్ రెడ్డి తెచ్చిన పెట్టుబడులు కేవలం 862 కోట్లు మాత్రమే.బిఆర్ఎస్ హయాంలోనే 14,500 కోట్లు పెట్టుబడుల కోసం అంగీకారం కుదిరింది. రేవంత్ రెడ్డి నిర్ణయాలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుంది. రేవంత్ రెడ్డి పర్యటనలతో రూపాయి లాభం లేదు. ఫార్మా సిటీ,ఎయిర్ పోర్ట్ మెట్రో,ఫార్ములా ఈ రేస్ రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేదు. రాష్ట్రంలో విద్యుత్

సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతోంది.

రేవంత్ రెడ్డి విధానాలు పెట్టుబడిదారులను భయపెట్టే

విధంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి తెలంగాణను క్యాన్సర్

పేషేంట్ తో పోల్చారు. ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులను రేవంత్ రెడ్డిబెదిరించారు. వంద రోజుల ఆరు గ్యారెంటీలు అని మోసం చేశారు. వందల కోట్లతో యాడ్స్ ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడులు బూటకం అని బిఆర్ఎస్ నిరూపించింది.

### పెట్టుబడుల్లో అసలు నిజాలు ఏమిటి?

రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో పెట్టుబడులు వచ్చాయి అని జోరుగా ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు వల్ల వచ్చాయని చెప్పుకుంటున్న రూ. 40,232 కోట్ల పెట్టుబడుల్లో అసలు నిజాలు ఏమిటి?

రేవంత్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న రూ. 40,232 కోట్ల పెట్టుబడుల్లో అదాని సంస్థలకు చెందిన రూ. 12,400 కోట్ల పెట్టుబడి అనుమానాస్పదంగానే ఉంది. గతంలో అదాని సంస్థ ఎన్నోసార్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నించినా.. వాళ్ళు పాటించే వ్యాపార విధానాలు నచ్చక, వాళ్లు కోరే అనుచితమైన ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ఇష్టపడక బీఆర్ఎస్ ప్రభుత్వం అదాని సంస్థ పెట్టుబడులకు అంగీకరించలేదు.

గోడి కంపెనీ.. రూ. 160 కోట్ల విలువ చేసే ఒక చిన్న షెల్ కంపెనీ తెలంగాణలో రూ. 8,000 కోట్లు పెట్టుబడి ఎలా పెడుతుంది అనే సందేహాలు ఉత్పన్నం అవుతున్నాయి.

జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రకటించిన రూ. 9,000 కోట్ల పెట్టుబడి గత ప్రభుత్వం తీసుకొచ్చినదే మరియు వెబ్ వర్క్స్ సంస్థ ప్రకటించిన రూ. 5,200 కోట్ల పెట్టుబడి కూడా గత ప్రభుత్వం తీసుకొచ్చిదే. గోద్రెజ్ సంస్థ ప్రకటించిన రూ. 1,270 కోట్ల పెట్టుబడిలో రూ. 300 కోట్లు గత సంవత్సరం ఒప్పుకున్నదే. అంటే, రూ. 40,232 కోట్ల పెట్టుబడుల్లో రూ. 14,500 కోట్లు గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఒప్పందం చేసుకున్నవే.

మిగిలిన రూ. 25,732 కోట్లలో.. రూ. 12,400 కోట్లు అదాని సంస్థల పెట్టుబడే.. అది అనుమానాస్పదం. షెల్ కంపెనీ గోడికి చెందిన రూ. 8,000 కోట్లు తీసేస్తే మిగిలేది రూ. 5,332 కోట్లు మాత్రమే.

అరగెన్ లైఫ్ సైన్సెస్ సంస్థ విషయానికి వస్తే.. ఇప్పటికే హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను కొనసాగిస్తుంది.. వాళ్ళు రూ. 2,000 కోట్ల పెట్టుబడితో విస్తరించడానికి ప్రకటన చేశారు. అంటే ఇప్పుడు నికరంగా మిగిలింది రూ. 3,332 కోట్లు మాత్రమే.

ఇందులో టాటా గ్రూప్ వారు ప్రకటించిన పెట్టుబడులు ఉన్నాయి.. ఈ పెట్టుబడులకు సంబంధించిన చర్చలు గత ప్రభుత్వం ఉన్నప్పటి నుండే నడుస్తున్నాయి. పెట్టుబడుల గురించి చర్చించడానికే జనవరి 12, 2023 నాడు అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను టాటా గ్రూప్‌కు చెందిన చంద్రశేఖరన్ కలిశారు. అంటే ఇప్పటికి మిగిలినవి రూ. 1,832 కోట్ల పెట్టుబడుల మాత్రమే.

గోద్రెజ్ సంస్థ పెట్టుబడుల విషయానికి వస్తే.. గోద్రెజ్ సెప్టెంబర్ 2023లో రూ. 300 కోట్ల పెట్టుబడులకు సిద్ధమైంది.. ఇప్పుడు రూ. 1,270 కోట్లు ప్రకటించారు.. కనుక మొత్తంగా గోద్రెజ్ నుండి కొత్తగా వచ్చినవి రూ. 970 కోట్లు. మొత్తానికి చూస్తే కొత్తగా వచ్చిన ఇన్వెస్ట్ మెంట్స్ – సర్జికల్ ఇన్స్ట్రూమెంట్స్‌కి చెందిన రూ. 231.5 కోట్లు మాత్రమే. మిగితా రూ. 630.5 కోట్ల పెట్టుబడులు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. బీఎల్ ఆగ్రో, ఇన్నోవెరా, క్యూ సెంట్రియో, సిస్ట్రా, ఉబర్, ఓ9 సొల్యూషన్స్ వంటి కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించారు కానీ పెట్టుబడుల వివరాలు ఇంకా ప్రకటించలేదు.రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన వల్ల కొత్తగా వచ్చిన పెట్టుబడులు కేవలం రూ. 862 కోట్లు మాత్రమే.. అందులో 630.5 కోట్ల పెట్టుబడులు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీపై వైసీపీవి పొంతనలేని కూతలు

- విశాఖ స్టీల్ ప్లాంట్‌ను చంపే ప్రయత్నం చేసిందే జగన్ రెడ్డి
- ప్లాంట్ ఉత్తరాంధ్రకు ఊరిపి...
- చంద్రబాబు దార్శనికత వల్లే ప్యాకేజీ
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, మహానాడు:** విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించడాన్ని అన్ని పక్షాల పార్టీలు ఆహ్వానిస్తుంటే... చంద్రబాబు ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని కడుపుమండి వైసీపీ మరోసారి తన కుట్ర బుద్ధిని చూపిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్ర మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు సిగ్గూశరం లేవని... ఉత్తరాంధ్రకు ఊపిరి అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఐదేళ్ల పాటు ఏం ఉద్యమం చేశారో ఆయన చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి... ఇప్పుడు నీతలు చెబుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం గత ఐదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుదేశం పార్టీ(టీడీపీ) అనేక పోరాటాలు చేసింది. ప్రత్యేక ప్యాకేజీని ప్రకటిస్తే స్వాగతించాల్సింది పోయి తప్పుడు కూతలు కూయడం వైసీపీ నేతలకే చెల్లింది. వైసీపీ హయాంలో సీఎం జగన్ తన కేసుల మాఫీ కోసం, స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రానికి ఐదేళ్ల పాటు అన్యాయం చేశారని మంత్రి మండిపడ్డారు.

వైసీపీ ప్రభుత్వంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం సంప్రదింపులు జరిపాకే ఆ నిర్ణయం తీసుకున్నామని స్వయంగా అప్పటి కేంద్ర మంత్రి పార్లమెంట్ లో ప్రకటించిన సంగతి మరిచిపోయారా.? వైసీపీ హయాంలో ఒక్కటంటే ఒక్క మంచిపని కూడా రాష్ట్రం కోసం చేయలేదు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే విశాఖ రైల్వే జోన్ కు శంకుస్థాపన చేశాం. రూ.2 లక్షల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించాం. దాదాపు మూడు ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేశాం. పోలవరం ప్రాజెక్ట్ పనులు మొదలుపెట్టాం. ఐదేళ్ల పాటు గతకులమయమైన రాష్ట్ర రహదారులను ఆరు నెలల్లో బాగు చేశామని మంత్రి తెలిపారు.

ఇంకా మొద్దునిద్రలో ఉన్న వైసీపీ నేతలు ఇప్పుడు మీడియా ముందుకొచ్చి డ్రామాలాడుతున్నారు. ప్రధాని మోదీ ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీని వైసీపీ మాజీ మంత్రి ఒకరు స్వాగతిస్తుంటే... మరో మాజీ మంత్రి వ్యతిరేకిస్తున్నారు. అసలు మీ పార్టీ నేతలకే సరైన స్టాండ్ లేదు. పిచ్చి తగ్గడానికి మందుల కోసం మీ నాయకుడు లండన్ పోయాడు... మరో నాలుగు మందులు ఎక్కువ మీకు తెప్పించుకోండి. విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడటం కోసం చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. దాని ప్రకారమే ఆరు నెలలుగా ఢిల్లీకి అనేక సార్లు తిరిగి ఈ ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించేలా కృషి చేశారు. చంద్రబాబు దార్శనికతకు... జగన్ రెడ్డి స్వార్థ రాజకీయాలకు ఆరు నెలల మా పాలనే నిదర్శనం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఊపిరిని జగన్ రెడ్డి తీస్తే ... అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఊపిరి పోశారు. ఉత్తరాంధ్రకు ఇంత మేలు జరుగుతుంటే ఇప్పటికైనా వైసీపీ నాయకులు వక్రబుద్ధిని మార్చుకొని స్వాగతించాలని మంత్రి హితవు పలికారు.

# కాంగ్రెస్ పాలన పాపం.. రైతులకు శాపం

మొదటి పేజీ తరువాయి..

గతంలో రుణమాఫీ కాలేదని, అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టు చేసి, పోలీస్ యాక్ట్ (30 Act) పేరుతో జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.

ప్రశ్నించే గొంతులను అణగదొక్కారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగి పోతున్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పులు తెస్తున్నరు. ఆ అప్పులు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

రుణమాఫీ అని మభ్య పెట్టి.. 500 బోనస్ అని మోసం చేసి.. పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ దురవస్థ. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారింది. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదన్న విషయం, కాంగ్రెస్ పాలకులు పూర్తిగా మరిచిపోయినట్లున్నారు.

రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి. ఆత్మ హత్యలు పరిష్కారం కాదు. బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా అందరికీ రుణమాఫీ, రైతు భరోసా, అన్ని పంటలకు 500 బోనస్ హామీలు అమలు చేసే దాకా నిలదీస్తూనే ఉంటాం. మరణించిన రైతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

- జల వనరులు, ప్రాజెక్టుల అధ్యయనకారి లక్ష్మీనారాయణ

**గుంటూరు, మహానాడు:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న భారీ, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జల వనరుల ప్రాజెక్టుల అధ్యయనకారులు, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టి.లక్ష్మీనారాయణ కోరారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులో ఆంధ్రప్రదేశ్ లో నీటిపారుదల ప్రాజెక్టులు – ప్రస్తుత పరిస్థితి అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు.

టి.లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల జాబితాలో కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలోని హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ, ప్రకాశం జిల్లాలోని వెలుగొండ, వెనుకబడిన ఉత్తరాంధ్రలోని వంశధార రెండవ దశ, తోటపల్లి బ్యారేజీ, వంశధార నాగవల్లి అనుసంధాన పథకం, ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టులకు అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. వీటిని పూర్తి చేస్తే దాదాపు 40 లక్షల ఎకరాలు సాగుదలకు వస్తుందని తెలిపారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజలకు భారంగా మారిందని, గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భారంగా మారకూడదన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు లభించే చిన్న చిన్న ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.

వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రుణభారంతో ఉన్న రాష్ట్రంలో గత ఏడు నెలల్లో 70 వేల కోట్లు అప్పు చేసి, ప్రతి నెలా 6 వేల కోట్లకు పైగా వడ్డీలు చెల్లిస్తున్న నేపథ్యంలో నదుల అనుసంధానం పేరుతో 90 వేల



కోట్ల ఖర్చుతో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలనుకోవడం సబబు కాదన్నారు. దీనికి బదులు 20వేల కోట్ల రూపాయలతో ఉత్తరాంధ్ర రాయలసీమలో కొనసాగుతున్న ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు.

ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మరిసర్ల కృష్ణమూర్తి నాయుడు ప్రసంగిస్తూ ఉత్తరాంధ్రలో 27,000 చెరువులు ఉన్నాయని, వీటిలో వందలాది చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు. ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు వై. కేశవరావు, ప్రొఫెసర్ డి ఏ ఆర్ సుబ్రహ్మణ్యం, ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు, హైకోర్టు అడ్వకేట్ నర్రా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు ఏవి పటేల్, నేస్తం సహ వ్యవస్థాపకుడు టి. ధనుంజయ రెడ్డి, వంశధార సాధన సమితి ప్రెసిడెంట్ ఎస్వీవీ ప్రసాద రావు తదితరులు ప్రసంగించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, జనవరి 2025 ||




# ఏ విపత్తొచ్చినా గుర్తొచ్చేది 'ఎన్డీఆర్ఎఫ్'

మొదటి పేజీ తరువాయి..

భవనాలను అమిత్‌షాతో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రసం గించారు. ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణం ఏపీలో ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉందని, 2014లో ఆనాటి రక్షణశాఖా మంత్రి రాజనాథ్‌సింగ్ చేతుల మీదుగా ఈ ప్రాంగణానికి శంకుస్థాన చేశారని, ఎన్ఐడీఎంకు 2018లో వెంకయ్య నాయుడు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కు 50 ఎకరాలు, ఎన్ఐడీఎం ప్రాంగణం నిర్మాణానికి 10 ఎకరాల భూమి ఇచ్చామని, రెండూ పూర్తయి నేడు హెూంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## అమిత్‌షా పనితీరు చూస్తే అసూయ కలుగుతుంది

భారతదేశంలో తిష్ఠవేసిన సమస్యలను పరిష్కరిం చేందుకు అమిత్‌షా పట్టుదలతో పనిచేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హెూంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థ వంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు.

దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్థతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్నిసార్లు నాకు అసూయ కలుగు తుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పనిచేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసు కున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు. అమిత్‌షాతో నేను ఎప్పుడు సమావేశమైనా వినూత్నమైన తన ఆలోచనలను పంచుకుంటారు.

ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ చాలా విధ్వంసానికి గురైంది, ఎప్పటిలాగా కాకుండా వినూత్న ఆలోచనలతో ముందుె ళ్లాలని నాకు సలహా ఇచ్చారు. దీనికి నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. వినూత్నంగా ఆలోచిస్తేనే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుంది. వికసిత్ భారత్ పేరుతో 2047 విజన్‌ను ప్రధాని మోదీ విడుదల చేశారు. టెక్నాలజీపైనా ఫోకస్ పెట్టడంతో పాటు గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, స్పేస్ టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ గురించి అమిత్ షా చెప్పారు. 2047 నాటికి నెంబర్ వన్ స్థానంలో దేశం ఉంటుంది...దీన్ని ఆపడం ఎవరి తరమూ కాదు అని సీఎం చంద్రబాబు అన్నారు.

## వడ్డీలు కడుతూ అభివృద్ధిలో ముందుకెళ్తున్నాం

2014లో జరిగిన రాష్ట్ర విభజన, 2019లో వచ్చిన అసమర్థ ప్రభుత్వం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అయినా కేంద్రం మద్దతుతో సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొని రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెడతామన్న నమ్మకం మాలో ఉంది. ఎన్నికల సమయంలో మనమంతా చేసిన ప్రచారంతో 93 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రజలు మనకు విజయాన్ని కట్టబెట్టారు. కానీ గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. వాటికి వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ఇవ్వడంతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడ్డాం. ఇంకా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు గ్రాంటు ఇచ్చింది. పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. మీ నాయకత్వంలో ఏప్రిల్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

విశాఖ స్టీల్ ప్లాంట్ ఏపీ ప్రజలకు చాలా సెంటిమెంట్ అంశం. విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు నినాదంతో ప్లాంట్ ఏర్పాటైంది. గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కేంద్రం ప్రాణం పోసింది. రూ.11,400 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటిం చింది. ఉత్తరాంధ్ర వాసులు కాంక్ష అయిన విశాఖ రైల్వేజోన్, బీపీసీఎల్‌కు ప్రధాని మోదీ ఇటీవల శంకుస్థాపన చేశారు.

## గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సాయం చేయండి

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు నదుల అనుసంధాన్ని చేపడుతున్నాం.గోదావరి–బనకచర్ల అను సంధానాన్ని చేపడుతున్నాం. గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు విధివిధానాలు సిద్ధం చేశాం. ప్రాజెక్టును పీపీపీ విధానంలో చేపట్టేందుకు కూడా ఆలోచిస్తున్నాం. ఈ బృహత్తర కార్యక్రమానికి సాయం చేయాలని విన్నవిస్తున్నాం అని సీఎం చంద్రబాబు అమిత్‌షాను వేదిక పైనుంచే కోరారు.



























# ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

- గన్నవరం ఎయిర్ పోర్టులో దగ్గరుండి కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు వీడ్కోలు

**విజయవాడ:** కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో నిర్వహించిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం 20వ వ్యవస్థాపక దినోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తో పాటు రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నూతన ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్





ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణాన్ని హెూంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులతో కలిసి నారా లోకేష్ పరిశీలించారు. సంస్థకు సంబం ధించిన విషయాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. అనంతరం ఎన్ఐడీఎం భవనంతో పాటు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ ప్రాంగణ ప్రారంభోత్సవంలో ఇతర నేతలతో కలిసి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో మొక్కనాటారు. విపత్తుల సమయంలో ఎలా ఎదుర్కోవాలో విన్యాసాల రూపంలో ఎన్డీఆర్ఎఫ్ ప్రదర్శనను వీక్షించారు. నంతరం తిరుపతి రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇతర నేతలతో కలిసి మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గన్నవరం ఎయిర్ పోర్ట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు దగ్గరుండి మంత్రి నారా లోకేష్ వీడ్కోలు పలికారు.










**సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా, జనవరి19:** ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను సూళ్లూరుపేట పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో శ్రీ సిటీ వారు ఏర్పాటు చేసిన స్టాల్ నందు శ్రీ సిటీలో 30 దేశాలకు సంబంధించిన 220 కంపెనీలు ఏర్పాటు చేసి ఉన్నామని అందులో 65,000 మంది పనిచేస్తున్నారని అందులో 52 శాతం మహిళ ఉద్యోగులు ఉన్నారని శ్రీ సిటీ నందు తయారగు ఆటోమొబైల్స్, ఎయిర్ కండిషనర్స్, తినుబండారాలకు సంబంధించిన వివరాలను స్టాల్ సందర్శించి తిలకిస్తున్న ప్రజలకు తెలుపుతున్న శ్రీ సిటీ సిబ్బంది.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

09

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 20, జనవరి 2025 ||



## గ్రాండ్‌గా 'ప్రేమంటే' లాంచ్

ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరించబోతున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్ లో సినిమా చేస్తున్నారు. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ ప్రాజెక్ట్‌తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా డెబ్యు చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ల పై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. మేకర్స్ 'ప్రేమంటే' అనే టైటిల్‌ను విడుదల చేశారు, రెండు టీ కప్పులు టెర్రస్‌పై వుంచి, ప్రశాంతమైన నగర రాత్రి వాతావరణాన్ని కలిగి ఉన్న ఎట్రాక్టివ్ పోస్టర్‌ను విడుదల చేశారు, "థ్రిల్-యూ ప్రాప్తిరస్తు" అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ చూస్తోంది. మూవీ టీం, ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమంతో ఈ చిత్రం ఘనంగా ప్రారంభమైయింది. రానా క్లాప్ ఇవ్వగా, సందీప్ రెడ్డి వంగా ముహూర్తపు షాట్ కోసం కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది.



## వరల్డ్‌వైడ్‌గా 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్‌తో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు, గతంలో తనతో బ్లాక్‌బస్టర్ భీష్మ చిత్రాన్ని తీసిన వెంకీ కుడుముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల నితిన్ సరసన నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. రాబిన్‌హుడ్ మార్చి 28న థియేటర్లలోకి రానుంది, సమ్మర్ రిలీజ్ లో ఇది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నితిన్ స్లీక్ స్పెషల్ ఏజెంట్ అవతార్‌లో డైనమిక్ గా కనిపించారు. సినిమా ప్రమోషన్స్ త్వరలో కిక్ స్టార్ట్ కానున్నాయి. కేతికా శర్మ నటించిన సెకండ్ సింగిల్ కొన్ని రోజుల్లో విడుదల కానుంది, ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఫస్ట్ సింగిల్, గ్లింప్స్ , మిగతా ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించారు. కోటి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.

## ఆలయ ప్రతిభకు క్రిటిక్స్ ప్రశంసలు

సోషల్ మీడియాల్లో చురుగ్గా ఉండేవారికి ఆలయ.ఎఫ్ పరిచయం అవసరం లేదు. నటి పూజా భేడి నటవారసురాలు ఆలయ ఫర్నిచర్ వాలా బాలీవుడ్‌లో ప్రతిభావంతురాలైన నటి. తాను నటించిన తొలి సినిమాతోనే ఈ భామ అందరి దృష్టిని ఆకర్షించింది. జాన్వీకపూర్, ఖుషి కపూర్, అనన్య పాండే లాంటి భామలకు



ఆరంభ చిత్రంతో వచ్చిన టాక్ కంటే, ఆలయ నటించిన మొదటి సినిమాకు మంచి పేరొచ్చింది. ప్రారంభ నటిగా ఆలయ ప్రతిభను క్రిటిక్స్ ప్రశంసించారు. అయితే తనకు మొదటి చిత్రం విడుదలైన తర్వాత ఆశించినన్ని అవకాశాలు రాలేదని నిర్మొహమాటంగా చెప్పింది ఆలయ. ఫర్నిచర్ వాలా. అయితే ఆలయ నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిమానులను నిరాశపరచదు. ఇటీవల ఈ భామ పోటీ ప్రపంచంలో ఇతర నెపో కిడ్స్‌కి ధీటుగా పోటీపడుతూ వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా మరో కొత్త ఫోటోషూట్ ని ఆలయ షేర్ చేసింది. బికినీలో ఈ బ్యూటీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. ఆలయ రకరకాల భంగిమల్లో స్టన్నర్‌గా మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం అభిమానులు ఈ ఫోటోషూట్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. బాలీవుడ్ లో బంధుప్రీతి గురించి చాలా చర్చ సాగుతోంది. కానీ ఇతర నెపో కిడ్స్ లాగా, ఆలయ ఎందుకు ప్రజాదరణ పొందలేదో నాకు అర్థం కాలేదు అని ఒక అభిమాని రెడ్డిట్ లో వ్యాఖ్యానించాడు. ఆమె(ఆలయ) నిజానికి వారి కంటే చాలా బాగుంది. ఆమె బాగా నటించగలదు. నేను ఆలయ నటించిన మొదటి సినిమా చూశాను. ఆమె తన మొదటి సినిమాలోనే చాలా మంచి నటనను కనబరిచింది. అనన్య, సారా, జాన్వి కంటే ఆలయ ఎక్కువ అర్హురాలు అని నేను అనుకుంటున్నాను.. అని అన్నారు. ప్రముఖ నటి పూజా బేడి, వ్యాపారవేత్త ఫర్హాన్ ఫర్నిచర్‌వాలా కుమార్తె అయిన అలయ 2020లో సైఫ్ అలీఖాన్‌తో కలిసి -జవానీ జానేమాన్‌తో బాలీవుడ్‌లో నటిగా రంగ ప్రవేశం చేసింది.

## 'భైరవం' టీజర్ లాంచ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మేకర్స్ భైరవం' టీజర్ అప్డేట్ ఇచ్చారు. జనవరి 20న టీజర్ లాంచ్ కానుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ లుక్స్ లో కనిపించిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్ గా నటిస్తున్నారు.





## యువి క్రియేషన్స్‌లో వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈరోజు తన పుట్టినరోజును జరుపు కుంటున్నారు, ఈ సందర్భంగా, వరుణ్ తేజ్15వ మూవీ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రిలీజైయింది. హ్యూమరస్ అండ్ అడ్వంచరస్ చిత్రాలను రూపొందించడంలో పేరుపొందిన మేర్లపాక గాంధీ చవరుణ్‌తేజ్15 చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఒక ప్రత్యేకమైన కొరియన్ కనెక్షన్‌ను చూపిస్తుంది, దీనిలో ఫైర్ డ్రాగన్ లోగోతో కూడిన జాడి, మంటలతో చుట్టుముట్టబడి వుంది. పోస్టర్ కొరియన్ టెక్స్ట్‌తో సీక్రెట్ ని మరింత పెంచుతుంది. When haunting turns hilarious అనే ట్యాగ్ ప్రత్యేకంగా నిలుస్తుంది - ప్రేక్షకుల కోసం ఎంటర్టైనింగ్ అడ్వంచరస్ జర్నీని సూచిస్తుంది. మేర్లపాక గాంధీ థ్రిల్స్, హ్యూమర్ బ్లెండ్ చేస్తూ అద్భుతమైన స్క్రిప్ట్‌ను రాశారు. ఈ ఇండో-కొరియన్ హర్రర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ యూనిక్ క్యారెక్టర్ లో కనిపించనున్నాడని పోస్టర్, ట్యాగ్‌లైన్ సూచిస్తోంది. తొలి ప్రేమ భారీ విజయం తర్వాత, వరుణ్ తేజ్ మరోసారి సెన్సేషనల్, బ్లాక్‌బస్టర్ సంగీత దర్శకుడు ఎస్. థమన్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సంవత్సరం మార్చిలో ప్రొడక్షన్ ప్రారంభం కానుంది. ఇది దర్శకుడు మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్ ఫస్ట్ కొలాబరేషన్. వరుణ్ తేజ్ గతంలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విమర్శకుల ప్రశంసలు పొందిన 'కంచె' సినిమా చేశారు. మేర్లపాక గాంధీ గతంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ హిట్ ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాన్ని తీశారు.

## కోర్ట్ - స్టేట్ VS ఎ నోబడీ' ఫస్ట్ లుక్

వాల్ పోస్టర్ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు పొందే చిత్రాలను నిర్మించడంలో విశేషంగా పేరు తెచ్చుకుంది. నాని ప్రెజెంటర్‌గా ఉన్న ఈ బ్యానర్ ప్రతి కొత్త ప్రాజెక్ట్‌తోనూ ఆకట్టుకుంటుంది. కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన వారి లేటెస్ట్ ఎక్సయిటింగ్ మూవీ 'కోర్ట్ – స్టేట్ vs ఎ నోబడీ'. ప్రియదర్శి లీడ్ రోల్ నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌తో సంచలనం సృష్టించింది. ఈ చిత్రాన్ని శాంతి తిపిర్నేని నిర్మించగా, దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రియదర్శి న్యాయవాదిగా, కేసు ఫైల్ పట్టుకుని, ఆలోచనలతో కూడిన వ్యక్తిగా కనిపించాడు. హర్ష్ రోషన్, శ్రీదేవి కూడా పోస్టర్‌లో కనిపిస్తున్నారు, ఇది కథ అంతటా జరిగే ఎమోషన్ ని చూస్తోంది. ఈ మూడు కీలక పాత్రల చుట్టూ తిరిగే ఉత్కంఠభరితమైన డ్రామాని పోస్టర్ ప్రజెంట్ చేసింది. మోషన్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా ఉంది, ప్రియదర్శితో సహా ముగ్గురు ప్రధాన పాత్రలను పరిచయం చేస్తుంది. శ్రీ దేవి పేరు జాబిల్లిగా రివిల్ కాగా, హర్ష్ రోషన్ కేసు నంబర్ ద్వారా పరిచయం అయ్యారు. ఇది కథనానికి ప్రత్యేకతను జోడిస్తుంది. నేపథ్య సంగీతం ప్లజెంట్ గా వుంది. ఈ సినిమా కథాంశం చట్టపరమైన ఆరోపణలో చిక్కుకున్న అబ్బాయి చుట్టూ వుంటుంది, న్యాయం, సత్యం కోసం పోరాటంగా వుంటుంది. బలమైన కథాంశంతో, ఈ చిత్రం ఆలోచింపజేసేదిగా ఉంటుందని, న్యాయ వ్యవస్థలో న్యాయం, న్యాయం కోసం అన్వేషణ గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని హామీ ఇస్తుంది. ఈ చిత్రంలో శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## పావలా శ్యామలకు హీరో ఆకాష్ జగన్నాథ్ సాయం

ఆర్థిక ఇబ్బందులు, వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్. ఘట్ కేసర్ లోని ఉషా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ సొసైటీలో ఆశ్రయం పొందుతోంది పావలా శ్యామల. ఆమె పరిస్థితి తెలుసుకున్న ఆకాష్ జగన్నాథ్..అక్కడికి వెళ్లి ఆర్థిక సాయం అందించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తనకు సాయం చేసిన ఆకాష్ కు పావలా శ్యామల కృతజ్ఞతలు చెబుతూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆకాష్ జగన్నాథ్ మంచి మనసుకు ఈ సాయం నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఆకాష్ తల్వార్ అనే మూవీలో నటిస్తున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144